18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 25 డిశంబర్ 2024 | పేజీలు 12

## అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు

- క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన అర్బన్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ జేఎల్ మురళీధర్



**అనంతపురం విద్య మేజర్‌న్యూస్ :** నగరంలోని అనంతపురం సుభాష్ రోడ్డులో అర్బన్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో బ్యాంకు చైర్మన్ డాక్టర్ జేఎల్ మురళీధర్ ఆధ్వర్యంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పాస్టర్ కె. సురేష్ విచ్చేసి ప్రార్థన చేసి తదుపరి కేక్ కట్ చేసి వారు శాంతి సందేశాన్ని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. పాలకవర్గం ఉద్యోగస్తుల సహకారంతో అర్బన్ బ్యాంక్ జిల్లాలో తమ సేవలను వేగవంతంగా అందించడం జరుగుతుందని, అలాగే ప్రీ క్రిస్మస్ తరపున బ్యాంక్ ఖాతాదారులు డిపాజిట్ దారులు అనంత ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. చీకటి నుండి వెలుగులోకి తమ జీవితాలను నింపే గొప్ప పండగ కరుణామయుడైన యేసు ప్రభువు జన్మించిన ఈ వేడుకలు ప్రపంచ దేశమంతా ఘనంగా నిర్వహిస్తున్నాయని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఈ క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ గోల్డ్ బాషా, డైరెక్టర్లు సుంకర రమేష్, ఎం. రామాంజనేయులు, రొళ్ల భాస్కర్ చింత భాస్కర్ రమణయ్య బ్యాంక్ సీఈవో ఎం విజయభాస్కర్ బ్యాంక్ సిబ్బంది పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

రూ.40లక్షల విలువ చేసే 301

## సెల్‌ఫోన్లు రికవరీ : ఎస్పీ వి.రత్న



**పుట్టపర్తి క్రైమ్, మేజర్‌న్యూస్ :** శ్రీసత్యసాయి జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న 301 మొబైల్స్‌ను ఎస్పీఐ నేతృత్వంలో క్యాట్, సైబర్ ఐటీ కోర్ సిబ్బంది రికవరీ చేసి బాధితులకు తక్కువ వ్యవధిలోనే సెల్‌ఫోన్లను అప్పజెప్పడం జరుగుతుందని జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు. పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో బాధితులకు జిల్లా ఎస్పీ వి.రత్న చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మొబైల్ ఫోన్లు మన దైనందిన జీవితంలో అంతర్భాగమైపోయాయి. సమాజంలోని ఇతర వ్యక్తులతో సులభంగా, సౌకర్యవంతంగా సంభాషించుకోవడానికి, వ్యాపార లావాదేవీలు చూసుకోవడానికి, ఏదైనా ప్రదేశం గురించి, వ్యక్తి గురించి తెలుసుకోవడానికి సెల్ ఫోన్లు ఎంతగానో ఉపయోగపడతాయి. పోలీసు వారు పోయిన సెల్‌ఫోన్ల యొక్క వివరాలను బట్టి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, వాటిని వెతికి బాధితులకు అప్పగించడం జరుగుతుందని ఎస్పీ తెలియజేశారు. పోగొ సెల్ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు తిరిగి సెల్ ఫోను రికవరీ చేసి వారికి అందజేయడంతో బాధితులు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మూడు నెలల్లోనే ప్రత్యేక టీం సభ్యులు 301ఒక్క సెల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు

-మిగతా 2లో

## గంజాయి కట్టడికి ప్రత్యేక కార్యాచరణ

- జిల్లా ఎస్పీ పి.జగదీష్
- గంజాయి రహిత జిల్లాగా చేయాలన్నదే ప్రధాన సంకల్పం
- స్పెషల్ డ్రైవ్ ల ద్వారా పాత నేరస్తుల ఇళ్లు, దుకాణాలలో విస్తృత సోదాలు
- తాడిపత్రి డీఎస్పీ కార్యాలయంలో వార్షిక తనిఖీ



**అనంతపురం క్రైం, మేజర్‌న్యూస్ :** గంజాయి మూలాలను కనిపెట్టేందుకు సీఐ, ఎస్ఐల ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ బృందాలు జిల్లాలో గంజాయి వినియోగం.. క్రయ విక్రయాలు, అక్రమ రవాణా, నిల్వలు గుర్తించేందుకు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. పోలీసు జాగిలాల సహాయం తో రైల్వే స్టేషను, ఆర్టీసీ కాంప్లెక్స్, పార్సిల్ సర్వీసు, ట్రాన్స్ పోర్టు కార్యాలయాలు, కార్గో సర్వీసులు, గోడౌన్లు, లాడ్జిలలో ముమ్మర వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. గంజాయి క్రయ విక్రయాలు జరిగేందుకు అవకాశం ఉన్న అనుమానిత ప్రాంతాలలో క్షుణ్ణంగా సోదాలు చేస్తున్నారు. గంజాయి అక్రమ రవాణాకు అవకాశం ఉన్న మార్గాల్లో ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టి, ఆర్టీసీ బస్సులు, లారీలు, కార్లు, స్టేజ్ క్యారియర్, ఇతర వాహనాలను క్షుణ్ణంగా చెక్ చేస్తున్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు వాహన తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటున్నారు. మాదక ద్రవ్యాలు వినియోగం వలన కలిగే అనర్థాలు, దుష్ప్రభావాల గురించి క్షేత్ర స్థాయిలో జిల్లాలో పోలీసు అధికారులు, సిబ్బంది వారి పరిధిలో ఉన్న పాఠశాలలు, కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు గ్రామ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ప్రజలు, విద్యార్థుల్లో చైతన్యం కలిగిస్తున్నారు. ఇటు తల్లిదండ్రులు..

-మిగతా 2లో

వినియోగదారుల రక్షణ చట్టంపై

# అవగాహన కల్పించాలి



- జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

**అనంతపురము మేజర్‌న్యూస్ :** వినియోగదారుల రక్షణ చట్టం గురించి విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ (ఎఫ్ఏసి) శివ్ నారాయణ్ శర్మ సూచించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం-2024ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వినియోగదారుల సంక్షేమం కోసం, వారికి అవగాహన కల్పించడం కోసం, వారి హక్కులు గుర్తు చేయడం కోసం ఈ జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వినియోగదారుల రక్షణ చట్టం ద్వారా మోసపోయిన వినియోగదారులకు సాధ్యమైనంత సత్వర న్యాయాన్ని అందించడానికి వీలవుతుందన్నారు. ఈ చట్టం వస్తువులు సేవలు/ తయారీదారులు, పంపిణీ దారులు మరి అమ్మకందారులను వారు తయారు చేసిన లేదా అమ్మిన వస్తువుల నాణ్యత, రక్షణకు సంబంధించి బాధ్యులను చేస్తుందన్నారు. వినియోగదారులు ఎక్కడ వస్తువులు కొన్నప్పటికీ తమ నివాసం ఉంటున్న ప్రాంతంలోనే ఫిర్యాదు చేయవచ్చన్నారు. ప్రతి వినియోగదారుడు వినియోగదారుల రక్షణ చట్టం పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలని, ఒకవేళ వస్తు సేవలు కొనుగోలు విషయంలో మోసపోతే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడానికి ముందుకు రావాలన్నారు. వినియోగదారునికి సత్వర న్యాయం సులభమైన విధానంలో అందించే విధంగా వినియోగదారు కమిషన్లను బలోపేతం చేయబడ్డాయని, బాధిత వినియోగదారులు మరింత ఉత్సాహంగా ఈ న్యాయవ్యవస్థను ఆశ్రయించి లబ్ది పొందగలరని ఆశిస్తున్నామన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా 'వినియోగదారు న్యాయపాలనకు వర్చువల్ విచారణలు డిజిటల్ సౌలభ్యం' అనే అంశంపై పాఠశాల, కళాశాల విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూలలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. పాఠశాల స్థాయిలో తెలుగులో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో మొదటి బహుమతి కింద 3వేల రూపాయలను జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గీతారెడ్డికి, రెండవ బహుమతి కింద 2వేల రూపాయలను బెలుగుప్ప జడ్పీహెచ్ఎస్‌లో పదవ తరగతి చదువుతున్న ఈశ్వరికి, మూడో బహుమతి కింద 1500 రూపాయలను వెంకటంపల్లి జడ్పీహెచ్ఎస్‌లో 10వ తరగతి చదువుతున్న అభిలాష్ కు అందజేయడం జరిగింది. అలాగే ఇంగ్లీషులో జరిగిన పోటీలకు సంబంధించి మొదటి బహుమతి కింద 3వేల రూపాయలను

-మిగతా 2లో

## దాడికి పాల్పడి ఏకంగా దబాయింపు.!

- సెక్యూరిటీ సిబ్బంది బ్లాక్ మెయిల్
- తప్పుచేసి ఉన్నతాధికారులకు సైతం తప్పుదోవ
- నంగనాచి మాటలతో వ్యవహారాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాడు
- మద్యం మత్తులో ఉన్నాడని చెప్పినందుకు కొత్త డ్రామా చేస్తున్నాడు



**అనంతపురం క్రైం, మేజర్‌న్యూస్ :** ఇటీవల నగర శివారులోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పోతన్న అనే సెక్యూరిటీ సిబ్బంది మద్యం మత్తులో ఉన్నాడని అతని సెక్యూరిటీ సూపర్వైజర్లకు విషయాన్ని చేరవేశాడని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న బయో మెడికల్ ఇంజనీర్ సురేష్ తో అనుచితంగా వ్యవహరించిన వ్యవహారంపై నేటి దినపత్రిక సూర్య వరుసగా రెండు కథనాలను ప్రచురించింది. నిత్యం మద్యం మత్తులో తూగాలాడే ఇతను ఏకంగా తాను చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు నిత్యం మద్యం సేవించి విధులకు హాజరవుతున్నాడని తరచూ ఇతనిపై అనేక ఫిర్యాదులు వచ్చాయి. కానీ అతనిని ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అతని వ్యవహారం రోజురోజుకు మరింత దిగజారింది. దీంతో తాను ఆడింది ఆట పాడింది పాటగా మారుతోందని భావించి ఏకంగా ఉద్యోగులు అక్కడి సిబ్బందిపై తన పెత్తనాన్ని వరుసగా చెలాయించాడు. అక్కడ ఉన్నతాధికారులు చేస్తున్న దొంగ పనులకు ఇతను కీలకంగా వ్యవహరించి వారి అడుగులకు మడుగులు వత్తుతూ వ్యవహారాన్ని నడిపించాడు. దీంతో అతని వ్యవహారం మూడు పువ్వులు ఆరు కయలుగా సాగింది. ఇటీవల జరిగిన ఘర్షణకు సంబంధించి కథనాలు ప్రచురించడంతో తాను నంగనాచిని అని చెప్పుకునేందుకు సూర్య దినపత్రికలో

-మిగతా 2లో

# అమిత్ షాను బర్తరఫ్ చేయాలి..

## – జేబీపీ జిల్లా రామావత్ చందు నాయక్..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానకరంగా మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ అనంతపురం జిల్లా యూత్ ప్రెసిడెంట్ రామావత్ చందు నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని క్లాక్ టవర్ దగ్గర నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జేబీపీ జిల్లా రామావత్ చందు నాయక్ మాట్లాడుతూ.. బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరును పార్లమెంట్‌లో అవహేళన చేస్తూ మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని, అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు నిరసన తెలియజేశారు. అంబేద్కర్ పేరును రాజకీయ ప్రయోజనాలు పొందే ప్రయత్నాలు చేస్తుంటే జై భీమ్ రావ్ భారత్ పార్టీ చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో జేబీపీ గుంతకల్ నియోజకవర్గం గిరిజన యువ నాయకుడు సభావత్ గోవిందు నాయక్, జిల్లా అధ్యక్షులు వైవీర నాగరాజు, కళ్యాణదుర్గం నియోజకవర్గం ఇన్‌చార్జ్ వెంకటేశులు, నరేష్, కొడవండ్ల తదితరులు పాల్గొన్నారు.

# నేడు అయ్యప్పస్వామి రథోత్సవం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని ఎం. కొత్తపల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామివారి రథోత్సవ కార్యక్రమంలో నేడు జరగనుండగా.. వందలాది మంది భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ నిర్మాణ సంకల్పకులు, గురుస్వామి పచ్చర్ల ఆంజనేయులు నాయుడు కోరారు. ఆయన మాట్లాడుతూ 12వ అయ్యప్ప స్వామి వార్షిక రథోత్సవం పురస్కరించుకుని ప్రతి యేటా డిసెంబర్ 25వ తేదీ 18 అడుగుల అతిపెద్ద రథంపై స్వామి వారు ఊరేగింపుగా వందలాది మంది భక్తులకు దర్శనమిస్తారని ఆయన పేర్కొన్నారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారన్నారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# చోళ సముద్రం హైవే పై బస్సు ఢీకొని వృద్ధుడి మృతి



లేపాక్షి, మేజర్ న్యూస్ : మండలంలోని చోళ సముద్రం గ్రామం 544ఈ హైవేపై వృద్ధుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే ఆ వ్యక్తి హిందూపురం పట్టణంలో మేళాపురం చెందిన నీరగట్టి అంజనప్ప అని తెలిసింది. 'షుయంగ్' ఫ్యాక్టరీ నుండి కార్మికులను ఎక్కించుకొని తిరుగు ప్రయాణంలో వెళుతున్న మినీ బస్ వృద్ధున్ని ఢీకొనడంతో మృతి చెందినట్లు లేపాక్షి పోలీసు వారు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా మహమ్మద్ రఫీ శత జయంతి వేడుకలు...

## – మధుర గీతాలతో ఘన స్వరాంజలి..



అనంతపురం విద్య మేజర్ న్యూస్: సుప్రసిద్ధ గాయకులు దివంగత మహమ్మద్ రఫీ శత జయంతి వేడుకలు మంగళవారం సాయంత్రం స్థానిక లలిత కళా పరిషత్ లో ఎల్ కె పి వారి సహకారంతో సాదియా ఫుడ్ క్యాటరింగ్ అధినేతలు డిస్కో బాబు, షభానా, రాంబో స్టూడియో అధినేత అస్లాం భాష సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్ కె పి కార్యదర్శి లాయర్ పద్మజ, టిడిపి నాయకులు సాలార్ భాష, పైల నరసింహయ్య హాజరయ్యారు. మహమ్మద్ రఫీ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మహమ్మద్ రఫీ ఆలపించిన అలనాటి మేటి మధుర గీతాలను కర్ణాటక మధ్యప్రదేశ్ నుంచి వచ్చిన ప్రముఖ గాయకులు ఆలపించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో సంగీత ప్రియులు పాల్గొన్నారు.

# రూ.40లక్షల విలువ చేసే 301సెల్ ఫోన్లు రికవరీ : ఎస్పీ వి.రత్న

*(మొదటి పేజీ తరువాయి)*

అందజేయడం సిబ్బంది యొక్క పనితీరును ఎస్పీ అభినందించారు. గతంలో కూడా సుమారు 33లక్షల విలువైన 220 సెల్ ఫోన్లను రికవరీ చేసి, బాధితులకు అప్పజెప్పడం జరిగింది. ఎవరైనా ప్రజలు తమ మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్ 6305800426 లేదా సిఇఐఆర్ వెబ్‌సైట్ నందు ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. సెల్ఫోన్లను రికవరీ చేయడంలో సాంకేతిక పరిజ్ఞానంతో కీలకంగా వ్యవహరించిన ఎస్పి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఎస్ఐ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో వారి టీం సభ్యులు, చంద్ర, కిరణ్ కుమార్ రెడ్డి, శ్రీనివాసులు, రెహమాన్, శేఖర్, రవి, నారాయణస్వామి, విశ్వనాథ్ ,సుదర్శన్ రెడ్డి, గంగాధర్ లను ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, డి.ఎస్.పి విజయ్ కుమార్, ఎస్‌బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఎస్‌బి ఎస్ఐ ప్రదీప్, ఆర్ఐ లు వలి, మహేష్ సిబ్బంది ఉన్నారు.

# వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన కల్పించాలి

**మొదటి పేజీ తరువాయి**

పెద్దపాలమడ జడ్పీహెచ్ఎస్‌లో పదవ తరగతి చదువుతున్న ఏ.లావణ్యకు అందించగా, లావణ్య రాష్ట్రస్థాయిలో కూడా మూడవ బహుమతి సాధించింది. పెద్దవడుగూరు కేజీబీవీలో 9వ తరగతి చదువుతున్న సలోమి రెండవ బహుమతిని, పుట్లూరు ఏపీఎంఎస్ లో 9వ తరగతి చదువుతున్న తనూజాకి మూడో బహుమతి అందించారు. ఉర్దూలో మొదటి బహుమతిని అనంతపురం జిహెచ్ఎస్ బాయ్స్‌లో 10వ తరగతి చదువుతున్న అషు జాబిన్ కి, కనేకల్ జడ్పీహెచ్ఎస్యు కి చెందిన పదవ తరగతి విద్యార్థి తస్లీమ్ కి రెండవ బహుమతి, అనంతపురం జిహెచ్ఎస్ బాయ్స్ లో 10వ తరగతి చదువుతున్న రూబీనాకి మూడో బహుమతి అందజేశారు. వక్తృత్వ పోటీలలో భాగంగా తెలుగులో నిర్వహించిన పోటీలకు మొదటి బహుమతిని పెద్ద పాలమడ జడ్పీహెచ్ఎస్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న ఎం.జగదీష్కి, రెండవ బహుమతి హనకనహాళ్ జడ్పీహెచ్ఎస్ లో పదవ తరగతి విద్యార్థి పి.గణేష్ రెడ్డికి, మూడో బహుమతి గార్లదిన్నె ఏపీఎంఎస్ లో 9వ తరగతి విద్యార్థి ఐశ్వర్యకి అందించారు. ఇంగ్లీషులో జరిగిన పోటీలలో మొదటి బహుమతి గుంతకల్లు రైల్వే స్కూల్లో పదవ తరగతి విద్యార్థి దేవానందినికి, రెండవ బహుమతి గార్లదిన్నే కేజీబీవీలో పదవ తరగతి విద్యార్థి ఏం.కావ్యకి, మూడో బహుమతి కనేకల్ ఏపీఎంఎస్ లో పదవ తరగతి విద్యార్థి యు.వీణాకి అందించారు. ఉర్దూలో జరిగిన పోటీలలో మొదటి బహుమతిని తాడిపత్రి కేజీబీవీ కి చెందిన 10వ తరగతి విద్యార్థి ఉల్మునిస్సాకి, రెండవ బహుమతి అనంతపురం జిహెచ్ఎస్ బాయ్స్ లో 10వ తరగతి విద్యార్థి తహసీన్ కి, మూడో బహుమతి జెడ్ కనేకల్ జెడ్పీహెచ్ఎస్యు లో పదవ తరగతి విద్యార్థి ముజాకిరాకి అందజేయడం జరిగింది. అలాగే జూనియర్ కళాశాలలో కూడా వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూలో నిర్వహించి 18 మంది విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను అందించారు. ఈ సమావేశంలో డీఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా కన్స్యూమర్ కమిషన్ ప్రెసిడెంట్ శ్రీలత, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ సుధాకర్, కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రీజనల్ మెంబర్ నబీ రసూల్, డీఈవో ప్రసాద్ బాబు, డివిఈవో వెంకటరమణ నాయక్, సివిల్ సప్లై డిఎం కార్యాలయం అసిస్టెంట్ మేనేజర్ వెంకటరామిరెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ అధికారి శ్రీలక్ష్మి, డిసిఐసి ప్రెసిడెంట్ రవీంద్రారెడ్డి, కన్స్యూమర్ వాలంటరీ ఆర్గనైజేషన్ మెంబర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# దాడికి పాల్పడి ఏకంగా దబాయింపు..!

*(మొదటి పేజీ తరువాయి)* తప్పుడు కథనాన్ని రాశారని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను ఆసరాగా తీసుకొని తాను తప్పు చేసి, తప్పుడు వ్యవహారంతో ఏకంగా జిల్లా కలెక్టర్ ను సైతం తప్పుదోవ పట్టించేందుకు ఘర్షణ జరిగినప్పుడు సూర్య విలేకరి కూడా అక్కడే ఉన్నాడు అంటూ తప్పుడు ఫిర్యాదును అందించి ఏకంగా ఉన్నతాధికారులను సైతం తప్పుదోవ పట్టిస్తున్నాడు. సాధారణంగా ఈ అంశం గత నెల 29వ తేదీన చోటు చేసుకుంది. ఈ విషయానికి సంబంధించి సంబంధిత అధికారులు అక్కడి సిబ్బంది ఆలస్యంగా విషయాన్ని తెలియజేయడంతో సూర్య దినపత్రికలో ఈనెల నాలుగవ తేదీన కథనం ప్రచురించారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఐదవ తేదీ మరోసారి మరో కథనాన్ని విడుదల చేయడంతో స్పందించిన అధికారులు అతనిపై చర్యలు తీసుకున్నారు. వారి సంఘర్షణ జరిగినప్పుడు సదరు విలేకరి అక్కడే ఉంటే అదే రోజు వార్తా కథనాన్ని ప్రచురించి వారి భరతం పట్టేవారు కదా.. విషయం ఆలస్యంగా తెలియడంతో కథనం ప్రచురించిన విషయం కూడా తెలియకుండా వ్యవహరించిన సదరు పోతన్న పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజా ఫిర్యాదు ల పరిష్కార వేదికలో వీరికి సంబంధించి ఎలాంటి ఫిర్యాదు చేయాల్సిన అవసరం లేకపోయినా కేవలం ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించి తన పబ్బం గడుపుకునేందుకు ఇలాంటి దౌర్భాగ్యమైన వ్యవహారానికి తెర లేపిన ఇతనపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ అంశం పూర్తిగా తప్పు అయితే సంబంధిత సీసీ ఫుటేజ్ లను పరిశీలించి నిజా నిజాలను నిర్ధారించాలని కోరుతున్నారు. ఇలాంటి తప్పుడు వ్యవహారాన్ని నిత్యం మద్యం మత్తులో ఉండే వారిపై చర్యలు తీసుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడంతోనే ఇలాంటి వ్యవహారం రోజు రోజుకు మరింత దిగజారి వ్యవహరిస్తుందంటూ తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. సెక్యూరిటీ సిబ్బంది కనీసం తమ విధులను నిర్వహించకుండా దొంగతనాలు ఇతర వ్యవహారాల్లో చొక్యం చేసుకుంటున్నారని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆర్ ఎం కార్యాలయంలో టీవీ దొంగతనానికి గురైన సంగతి నేటికీ తేల లేదంటూ విమర్శిస్తున్నారు. ఇతని వ్యవహారాన్ని నిశితంగా పరిశీలించి ఇతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# గంజాయి కట్టడికి ప్రత్యేక కార్యాచరణ

***(మొదటి పేజీ తరువాయి)***

అటు కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై నిఘా వేసి చెడుదారి పట్టకుండా చూడాలని కోరారు.

## గంజాయి కట్టడికి రంగంలోకి డ్రోన్‌లు

అనంతపురం నగరంతోపాటు జిల్లా వ్యాప్తంగా నిర్మానుష్యమైన పట్టణ శివారు ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. జిల్లాలో గంజాయి వినియోగం, రవాణా నియంత్రణకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. నేరాల కట్టడికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మున్సిపల్ పట్టణాలలోని ప్రతీ పోలీసు స్టేషను పరిధిలో శివారు ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను, పార్కులు, నదీ పరీవాహక ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి, నిఘా ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలో గంజాయిని పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు చర్యలు తీసుకున్నారు.

తాడిపత్రిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత : ఎస్పీ తాడిపత్రి పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ సూచించారు. అల్లర్లు, గొడవలకు తావుండరాదన్నారు. శివారు కాలనీలలో డ్రోన్లు ఎగురవేసి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. అనంతరం పోలీసు క్వార్టర్స్ ను సందర్శించి పరిశీలించారు. జిల్లా ఎస్పీ నిర్వహించిన వార్షిక తనిఖీలో తాడిపత్రి డీఎస్పీ రామకృష్ణుడు, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, సబ్ డివిజన్ సి.ఐ లు శివగంగాధర్ రెడ్డి, రామసుబ్బయ్య, ఈరన్నలు ఉన్నారు.

# జనసేన పార్టీలో చేరిన పది కుటుంబాలు

## – కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన పట్టణ కమిటీ సభ్యులు సురేంద్ర, పట్టణ అధ్యక్షుడు యశ్వంత్ రాయల్.

మడకశిర, మేజర్ న్యూస్ :జనసేన పట్టణ కమిటీ సభ్యులు సురేంద్ర ఆధ్వర్యం లో పట్టణంలోని శివాపురం కాలనికి చెందిన పది కుటుంబాలు జనసేన పార్టీ లో కి చేరారు.స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి వసతి గృహం వద్ద మంగళవారం జనసేన పార్టీ పట్టణ కమిటీ సభ్యులు సురేంద్ర మరియు పట్టణ అధ్యక్షుడు యశ్వంత్ వారికీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో మడకశిర పట్టణ అధ్యక్షుడు యశ్వంత్, జిల్లా సంయుక్త కార్యదర్శి అనంద్ కృష్ణ, సమన్వయ కర్త రంగ స్వామి,ఐటీ వింగ్ కో ఆర్డినేటర్ ప్రసాద్,ల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు నాగరాజు (చిరు), 5 మండలాల అధ్యక్షులు, పట్టణ ఉపాధ్యక్షులు పవన్ కళ్యాణ్వర్ధన్ సురేంద్ర, మహేష్, నరేష్ కుమార్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## వాహనదారులు పెండింగ్ చలానాలను కట్టండి

**- ఎస్ఐ శివ**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలో ఉన్న వాహనదారులు పెండింగ్ లో ఉన్న చలానాలను కట్టాలని ఎస్ఐ శివ వాహనదారులకు తెలిపారు. మండలంలోని వాహనదారులు పెండింగ్ లో ఉన్న చలానాలను 90 రోజులలోగా మీ బండి మీద ఉన్న చలానాలను కట్టాలని లేకపోతే బండి సీజ్ చేస్తామన్నారు. పెండింగ్ లో ఉన్న వాహనదారులు మీ దగ్గరలో ఉన్న మీసేవ కేంద్రాలలో లేదా ఆన్లైన్ లో కట్టవలసిన వెబ్సైట్ ఈ చలానా పరివాహన్ గౌవ్ట్ ఇన్ లో కట్టవచ్చునని, ఏమైనా సందేహాలు, సూచనలు మరియు సలహాలు కొరకు మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో హెల్ప్ డెస్క్ నందు తెలుసుకోవచ్చని ఎస్ఐ శివ తెలిపారు.

## కంది పంటలో పంట కోత ప్రయోగాలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రైతులు కోసిన కంది పంటను వారం రోజులపాటు ఆరబెట్టి అనంతరం గణాంక శాఖ అధికారులతో తూకం వేసి దిగుబడి లెక్కించడం జరుగుతుందని ఉరవకొండ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాల కురాలు పద్మజ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కోనాపురం గ్రామంలో ఏడిఏ పద్మజ ఆధ్వర్యంలో కంది పంటలో పంటకోత ప్రయోగాలు చేపట్టారు. గ్రామ రైతులు నెట్టెం రామకృష్ణ, రామాంజనేయులు పొలాల్లో వ్యవసాయ అధికారులు కంది పంటలో పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు చిక్కన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గుంతకల్లు బార్ అసోసియేషన్ డైరీలు పంపిణీ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** జూనియర్స్ సివిల్ జడ్జ్ కోర్ట్ ఆవరణ నందున్న గుంత కల్లు బార్ అసోసియేషన్ లో న్యాయవాదులకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వైస్ చైర్మన్, ఆలూరు రామిరెడ్డి ద్వారా జూనియర్ న్యాయవాదులకు గుంతకల్లు బార్ అసోసియేషన్ ద్వారా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు బిఎస్ కృష్ణారెడ్డి, భాస్కర్ గౌడ్, మాట్లాడుతూ న్యాయవాదులకు అనుగుణంగా డైరీని తయారు చేసి పంపించారని, కేస్ క్యాలెండర్ డేట్లు నమోదు చేసుకోవడానికి, న్యాయవాదులకు మాత్రం ఉపయోగపడతాయని, జూనియర్ న్యాయవాదులకు చట్టాల కొత్త సెక్షన్ల గురించి పొందుపరిచారని ఈ డైరీ ఉపయోగకరంగా ఉంటుందని, ఈ డైరీని న్యాయవాదులకు రాష్ట్రబార్ కౌన్సిల్ మెంబర్గా ఉన్నప్పుడు నుండి ఆలూరు రామ్ రెడ్డి పంపేవారని, ఇప్పుడు కూడా కొత్త సెక్షన్లో క్రోడీకరించి తయారు చేయించి న్యాయవాదులకు పంపిణీ చేయడం మంచి పరిణామం ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆర్ బడేసాబ్, సి గోపాల్ కృష్ణ, లక్ష్మీనారాయణ, ధనుంజయ, పత్తికొండ నాగరాజు, ఆరిఫ్, తిమ్మప్ప, తలారి సురేష్, పెంచలపాడు చంద్రశేఖర్, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

**విడపనకల్, కరకముక్కల గ్రామాల్లో పొలం పిలుస్తోంది**




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రబీలో భాగంగా సాగుచేసిన కంది, జొన్న సాగులో రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తే పంటల దిగుబడి ఆశాజనకంగా ఉంటుందని ఉరవకొండ వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకురాలు పద్మజ తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని విడపనకల్లు, కరకముక్కల గ్రామాల్లో ఏడిఏ పద్మజ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ పద్మజ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పట్ల రైతులకు అవగాహన కల్పించారు. బీమా ప్రీమియం చెల్లించేందుకు ప్రభుత్వం డిసెంబర్ 31 వరకు అవకాశం కల్పించిందని, రైతులు నిర్దేశిత గడువులోపు బీమా ప్రీమియం చెల్లించాలని గుర్తు చేశారు. పప్పు శనగ, జొన్న, రబీ పంటలకు బీమా ప్రీమియం మీసేవ, కామన్ సర్వీస్ సెంటర్లలో చెల్లించాలని సూచించారు. స్థానిక రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సిబ్బందితో పంట ధ్రువీకరణ పత్రాన్ని తీసుకొని బీమా ప్రీమియం చెల్లించాలన్నారు. కంది పంటను కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు తమ వివరాలను రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని తెలిపారు. డ్రిప్పు, స్ప్రింక్లర్ కొరకు రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓజె రాఘవేంద్ర, ఎంపీ ఈవో సురేఖ, మల్లీశ్వరి, గ్రామ రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గ్రామ స్థాయిలో భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం

**-ఉరవకొండ తహాశీల్దార్ ఎస్ మహబూబ్ బాషా**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామస్థాయిలో భూ సమస్యలు పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఉరవకొండ తహాశీల్దార్ ఎస్ మహబూబ్ బాషా తెలిపారు. మండలంలోని పెద్ద ముష్టూర్ రెవెన్యూ గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ నెట్టెం సరస్వతి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాలలో నెలకొన్న భూ సమస్యలు పరిష్కరించేందుకు 2024 డిసెంబర్ 6 నుంచి 2025 జనవరి 8 వ తేదీ వరకు సదస్సులు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజలు పలు సమస్యలపై అధికారులకు 10అర్జీలను సమర్పించారు. తెదేపా నాయకులు నెట్టెం రామకృష్ణ, నెట్టం సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ గ్రామంలో భూ సమస్యలు ఉన్న రైతులు వాటిని వ్రాత పూర్వకంగా అర్జీలు సమర్పించాలని సూచించారు. వీలైనంత త్వరలో తమ అర్జీలను పరిశీలించి రెవెన్యూ అధికారులు సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామకృష్ణ, మండల సర్వేయర్ రత్నాకర్ బాబు, వీఆర్వోలు అరుణ, రాధమ్మ, సంధ్య, షేక్ లాల్ భాష, దేవదాయ శాఖ ప్రత్యేక అధికారి కె. విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి గౌతమి, ఆర్ బి కే సిబ్బంది రాధిక, గ్రామ సర్వేయర్లు జయరాం, సురేంద్ర, అనిల్ కుమార్, భాస్కర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కమ్మూరులో రెవెన్యూ సదస్సులు

**-అర్జీలు స్వీకరించిన డిప్యూటీ తహాశీల్దార్ సూర్య ప్రతాప్ యాదవ్**




**కూడేరు, మేజర్ న్యూస్ :** స్థానిక మండల పరిధిలోని కమ్మూరు గ్రామ పంచాయితీ నందు మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు, పలు సమస్యలపై డిప్యూటీ తహశీల్దారు సూర్య ప్రతాప్ యాదవ్ అర్జీలు స్వీకరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 56అర్జీలు వచ్చినట్లు తెలిపారు, భూములకు సంబంధించి 16అర్జీలు, హౌసింగ్ కు, 14అర్జీలు, కొత్త పెన్షన్ల కోసం 26అర్జీలు వచ్చినట్లు తెలిపారు, కమ్మూరు గ్రామం నుంచి బళ్లారి జాతీయ రహదారిలోకి పాత రస్తా కొనసాగించాలని గ్రామస్తులు కోరినట్లు తెలిపారు, తను సాగులో ఉన్న భూమిని, ఇతరులు ఆన్లైన్లో ఎక్కించుకున్నారు, వాటిని ఆన్లైన్లో తొలగించి నా భూమిని నాకు ఆన్లైన్లో ఎక్కించాలని అర్జీ పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సూర్యప్రతాప్ యాదవ్, రే సర్వే తహీశీల్దార్ ప్రసాద్, గ్రామపంచాయతీ సర్పంచ్ చిన్న రంగారెడ్డి, అరవకూరు ప్రెసిడెంట్ మందా రామాంజనేయులు, కమ్మూరు వీఆర్వో రామకృష్ణ, మండల సర్వేయర్ అయేషా సిద్ధికి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు,

## పాపులను రక్షించుటకు ఏసు వచ్చిన రోజే క్రిస్మస్

**కూడేరు చర్చి పాస్టర్ విక్టర్ కుమార్**



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలో గల చర్చిలో మంగళవారం క్రిస్మస్ వేడుకలు చర్చి ఫాదర్ విక్టర్ కుమార్ ఆధ్వర్యంలో చాలా ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా విక్టర్ కుమార్ మాట్లాడుతూ పాపులను రక్షించుటకు ఏసుక్రీస్తు లోకానికి వచ్చిన రోజే క్రిస్మస్ యొక్క అర్థము అని తెలిపారు. ఏసుక్రీస్తు లోకానికి శాంతి, సమ భావము, మనుషులకు రక్షణ తెచ్చినాడని తెలిపారు. ఏసుక్రీస్తు బిడ్డలు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పాస్టర్ విక్టర్ కుమార్ ఏసుక్రీస్తు యొక్క సోత్రాలు, దేవుని పాటలు, దేవుని స్తుతులు, దేవుని మాటలు, అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శాంతి, కుంటన్న, ఏటీఎం రాజు, బ్యాంకు రాజన్న, పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాల్య వివాహాలు జరగకుండా గ్రామస్థాయిలో అవగాహన పెంచాలి

**-శిశు అభివృద్ధి పథక అధికారిని డాక్టర్ బిఎన్ శ్రీదేవి**




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అనంతను బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు మనందరం కృషి చేయాలని, గ్రామస్థాయిలో బాల్య వివాహాలు జరగకుండా ప్రజల్లో విస్తృత అవగాహన పెంచడం మనందరం బాధ్యతగా భావించాలని శిశు అభివృద్ధి పథక అధికారిని డా బిఎన్ శ్రీదేవి తెలిపారు. మంగళవారం స్థానిక వీరశైవ కళ్యాణ మంటపంలో మండల స్థాయి కిశోర వికాసం శిక్షణ కార్యక్రమాన్ని శిశు అభివృద్ధి పథక అధికారిని డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్, మండల విద్యాధికారి 2 రమాదేవి, పెద్ద కౌకుంట్ల, రాకెట్ల ఆరోగ్య విద్యా బోధకులు యు. వెంకటరమణ, ఎస్ ఎండి షఫీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయ మహిళా పోలీస్, వెల్ఫేర్ అసిస్టెంట్, ఏఎన్ఎం, నోడల్ టీచర్, అంగన్వాడీ కార్యకర్తలకు బాల్య వివాహాలు, బాల కార్మిక నిర్మూలనపై అవగాహన కల్పించారు. బడి మానేసిన ఆడపిల్లలను బడిలో చేర్పించేందుకు తమ వంతు కృషి చేయాలని తెలిపారు. బడి మానేసిన కిశోర బాలికలను బడిలో చేర్పిస్తే బాలవివాహాలను కొంతవరకు ఆపగలిగే అవకాశం ఉందన్నారు. చదువుకునే వయసులో పిల్లలను కార్మికులగా మార్చరాదని, వారు బడికి వెళ్లే విధంగా వారి తల్లిదండ్రులను ప్రోత్సహించాలని అవగాహన కల్పించారు. లేదంటే వారికి నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి, వారిలో నైపుణ్యాన్ని పెంచి, వాళ్ల కాళ్ల మీద వారే జీవించేలా తమ వంతు ప్రయత్నం చేయాలని దిశా నిర్దేశం చేశారు. గ్రామస్థాయిలో ఎక్కడ బాల్యవివాహాలకు అవకాశం లేకుండా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంపీడీవో రవి ప్రసాద్ ను కోరారు. ఆరోగ్య విద్యా బోధకులు యు వెంకటరమణ, ఎస్. ఎండి షఫీ బాలికలలో నెలసరి జరిగే మార్పు, రుతుక్రమం, అనీమియా, పరిశుభ్రత పట్ల అవసరమైన సూచనలు చేశారు. బడి మానేసిన పిల్లలను తిరిగి బడిలో చేర్పించేందుకు ప్రయత్నించాలని, దీంతో బాల్య వివాహాలు తగ్గే అవకాశం ఉందని మండల విద్యాశాఖ అధికారిని రమాదేవి చెప్పారు. బాలల హక్కుల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని ఏఎస్ఐ షేక్షావలి తెలిపారు. లింగ వివక్ష, సమతుల ఆహారం, ఆరోగ్యం, నాణ్యమైన విద్య, వ్యక్తిగత రుతు శ్రవ పరిశుభ్రత, లైంగిక వేధింపుల నుండి రక్షణ, మానవ అక్రమ రవాణా, ఆత్మరక్షణ, నైపుణ్య ఉపాధి పట్ల కిశోర వికాస శిక్షణ కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ ఎల్లమ్మ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శంకర్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు రాజమ్మ, రబియా, తిరుపాల్ భాయ్, విజయ కుమారి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే నెంబర్ 516-2లో భూమిని ఇంటి స్థలాలకు కేటాయించండి

## – తహసీల్దార్ కు విన్నవించిన పేదలు

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం మున్సిపాల్టీ పరిధిలోని మొలకాల్మూరు రోడ్డు ఆంజనేయస్వామి గుడివద్ద సర్వేనెంబర్ 516-2లో 2.26 ఎకరాల ప్రభుత్వ భూమిలో నిరుపేదలకు పట్టాలివ్వాలని దొమ్మర సంఘం అధ్యక్షులు రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మంగళ వారం తహసీల్దార్ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ భూమిలో నిరుపేదలకు పట్టాలివ్వాలని గత కొన్నేళ్లుగా పోరాటాలు చేస్తున్నా కొంతమంది అధికారులు లక్షలకు లక్షలు డబ్బు తీసుకుని 2023 డిశంబర్ 21 వతేదీన చాకలి రాజేష్ ఐబీ నెంబర్ 2332 తో 65 సెంట్లు, వీరనగౌడ్ ఐబీ నెంబర్ 2356 తో 50 సెంట్లు, రామాంజి ఐబీనెంబర్ 1096 తో 50 సెంట్లు, రఘురామ్‌కు ఐబీ నెంబర్ 1638 తో 53 సెంట్లు, చాకలి సురేష్ కు ఐబీ నెంబర్ 2331తో 08 సెంట్ల ప్రకారం పట్టాదారు పుస్తకాలు ఎలా మంజూరు చేశారని ప్రశ్నించారు. ఇంటి నివాసాల కోసం పోరాడి నిలబెట్టుకున్న ప్రభుత్వ భూమిని పట్టణ పరిసరాల్లో ప్రజాప్రతినిధి ఒత్తిడి మరియు లక్షలకు లక్షలు మామూళ్లు తీసుకుని అధికారులు మంజూరు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈరణ్ణ , బసిరెడ్డి, పవన్, దేవరాజులు పాల్గొన్నారు.

# అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొని నష్టపోవద్దు

## – మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణ పరిసరాల్లో అనధికారికంగా వేసిన లే అవుట్లలో ప్లాట్లు కొంటే ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వబోమని, కావున ప్రజలు అనధికార లేఅవుట్లలో స్థలాలు కొని నష్టపోవద్దని మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. సర్వే నెంబర్ 323,323ఎ, 323 బి, 325, 325ఎ లోని అనంతపురం రోడ్డు లోని 5 ఎకరాలు, గలగల రోడ్డులోని సర్వే నెంబర్ 114బి లోని 3 ఎకరాలు, గౌడ లేఅవుట్ లోని సర్వే నెంబర్ 162బీ1ఎ లో 1.05 ఎకరాలు, 162బీ1బీ లో 4ఎకరాలు, సర్వే నెంబర్ 159డీ2బీ లో 2.26 ఎకరాలు , అడిగుప్ప రోడ్డు దగ్గర సర్వే నెంబర్ 28లో 2.8 ఎకరాలు, పీఎస్ఆర్ స్కూల్ దగ్గర సర్వే నెంబర్ 411 మరియు 414లలో 10.30 ఎకరాలు, ముత్రాసి కాలనీ వద్ద సర్వే నెంబర్ 390లో 2.4 ఎకరాలలో మున్సిపల్ అనుమతులు లేకుండా లే అవుట్లు వేశారని ఆయన తెలిపారు. ఈ లే అవుట్లలో ప్లాట్ల కొనుగోలు మరియు అమ్మకాలు చేయడం చట్టవిరుద్ధం అన్నారు. ఈ ప్లాట్లలో ఇళ్ల నిర్మాణం చేపడితే రిజిస్ట్రేషన్లు చేయబడవని తెలిపారు. అలాగే మున్సిపాల్టీ నుండి ఎటువంటి భవన నిర్మాణాలకు అనుమతి ఇవ్వబోమని, రోడ్లు, విద్యుత్, తాగు నీరు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించబోమని ఆయన తెలిపారు. అంతే కాకుండా అనధికార లేఅవుట్లు వేసి, అమ్మకాలు చేస్తున్న స్థల యజమానులు గానిట, డెవలపర్స్ పై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన హెచ్చరించారు. సంబంధిత అనధికార లేఅవుట్లలోని రాళ్లను మున్సిపల్ సిబ్బందితో తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.

# కరెంటు బిల్లుల బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నాయకులు జయప్రదం చేయండి

## – పోస్టర్లను విడుదల చేసిన ఈరలక్కప్ప



మడకశిర, మేజర్ న్యూస్ : పట్టణంలోని వైయస్సార్ సర్కిల్ వద్ద ఈ నెల 27న జరగబోయే కరెంట్ బిల్లుల బాదుడే బాదుడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైస్సార్సీపీ నియోజక వర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప తెలిపారు. స్థానిక పట్టణంలోని మంగళవారం వైస్సార్ సర్కిల్ వద్ద వారు కూటమి ప్రభుత్వంలో కరెంట్ బిల్లుల బాదుడే బాదుడు పోస్టర్ లను వారు విడుదల చేశారు . ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప,మాజీ మంత్రి నరసేగౌడ్, వక్కలిగా కమిటీ చైర్మన్ రంగేగౌడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి,జిల్లా అధికార ప్రతినిధి ఆనందరంగారెడ్డి, సత్యనారాయణ, సర్పంచులు కరియాన్న, సత్యనారాయణ, మున్సిపాలిటీ కౌన్సిలర్ విక్రమ్,ఆన్సర్ ఖాన్, అంజలి టీడి పల్లి రంగనాథ్, జ క్కేపల్లి హరి, నరేష్ గౌడ్, మల్లికార్జున, మె లవాయి తిప్పేస్వామి, నీలకంఠాపురం తిప్పేస్వామి, రవికుమార్ నరసింహ,లక్ష్మి నారాయణ, శివానంద, భాష శశిధర్, మరియు వైయస్సార్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ఆర్‌డిటి ధ్యేయం

అగళి మేజర్ న్యూస్: .అగళి మండలం రామాపురం గొల్ల హట్టిలో మంగళవారం ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ వారు నూతనంగా నిర్మించిన 17 గృహాలను స్పెయిన్ దేశస్తులు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పెయిన్ దేశస్తులు మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగులు నింపి వారి కళల్లో ఆనందం చూడడమే ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ముఖ్య ఉద్దేశమని రీజనల్ డైరెక్టర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఆర్ డి టి స్వచ్ఛంద సంస్థ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు బాగ ఉపయోగించుకొని కుటుంబాలను పిల్లలను అభివృద్ధి చేయాలన్నారు. తాము ఆర్డిటి సంస్థ చేస్తున్న ప్రయత్నంలో భాగంగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. గొల్ల హట్టిలో గృహ నిర్మాణాలతో పాటు మహిళలకు బాలికలకు విద్య ఆరోగ్య విషయంలో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెయిన్ ప్రతినిధులు పేరా న్,బెలాన్,పె రాండో , కార్లో కో సోఫియా, సర్పంచ్ ముద్ద రాజు, సంస్థ సిబ్బంది నాగమణి బాలకృష్ణ ఏటిఎల్ ఓబులేసు గ్రామ ప్రజలు లబ్ధిదారులు పాల్గొన్నారు



# కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం

హిందూపురం మేజర్ న్యూస్:- పట్టణం లోని స్థానిక ప్రెస్ క్లబ్ నందు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత సంఘాలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేయడం జరిగింది. సిఐటియు జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు , చైతన్య గంగిరెడ్డి, టిప్పు సుల్తాన్ ఉమర్ ఫరూక్ , ఎంఎస్ఎఫ్ అడ్వకేట్ రవికుమార్, మాల మహానాడు మూర్తి , డిఎస్పి నాయకులు కిష్టప్ప, కెవిపిఎస్ వెంకటేష్ ,మధు ,చౌడప్ప ,చంద్రమ్మ, గంగమ్మ ,అనితమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని పార్లమెంటులో అవమానంగా మాట్లాడినటువంటి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి తమ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ల ఈ యొక్క రౌండ్ టేబుల్ సమావేశం జిల్లా కార్యదర్శి ఎం .వి .రమణ ఆధ్వర్యంలో జరిగింది.



# రక్షిత సేద్యంతో మంచి ఫలితాలు సాధించిన రైతును అభినందించిన కలెక్టర్

## – పాలి హౌస్‌లో హైటెక్ రోజా పూలు సాగు

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : పాలిహౌస్‌లో హైటెక్ రోజా పువ్వులు సాగు చేస్తున్న పూల పంట రైతు అజీముల్లా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అభినందించారు. మంగళవారం కోడికొండ చెక్ పోస్ట్ సమీపం పాలీహౌస్లో హైటెక్ రోజా పువ్వుల సాగు కోల్డ్ స్టోరేజ్ యూనిట్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఈ పంట ద్వారా నీకు ఎలాంటి ఉపయోగం ఉన్నది అని తెలపగా, నేను నిరుపేద ముస్లిం కుటుంబంలో జన్మించడం జరిగిందని చిలమత్తూరు మండలానికి చెందిన వాడనని నాకు రెండున్నర ఎకరంలో పొలంలో వాతావరణ పరిస్థితులను తట్టుకునే విధంగా షెడ్ నెట్ మరియు పాలీహౌస్ నిర్మాణం చేపట్టి జిల్లా ఉద్యాన శాఖ సహాయంతో వేసి అందులో గులాబీ పువ్వులు పండిస్తూ విదేశాలకు మరియు బెంగళూరుకు మార్కెట్ ఎగుమతి చేయుచున్నాను ఒక ఎకరంలో సుమారు 30,000మొక్కలు నాటడం జరిగింది. తాజ్ మహల్, జుమేలియా, అవలోంచి, బీచ్ గోల్డ్ వంటి రకాలు సాగు చేస్తున్నారు ఒక ఎకరంలో దాదాపు 6 నుంచి 7లక్షల పువ్వులు కోసి దాదాపు తొమ్మిది లక్షల నికర ఆదాయం తీసుకున్నారు. పాలిహౌస్ పైన కురిసిన వరుసపు నీటిని కూడా వృధా చేయకుండా మంచి నాణ్యమైన శాతం గల నీటిని డ్రిప్ ద్వారా వాడుతూ మంచి నాణ్యమైన పువ్వులు దిగబడి తీస్తూ బెంగుళూరు మరియు ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేయడం



జరుగుతున్నది ప్యాక్ హౌస్ లో గ్రేడింగ్ మరియు ప్యాకింగ్ చేసి కోల్డ్ రూమ్లో పెట్టి మార్కెట్‌కు తరలిస్తున్నారు. సుమారు పదిమందికి ఉపాధి దొరుకుతూ ఉందని జిల్లా కలెక్టర్ వివరించారు. సుమారు ఆరు రకాల కలర్ రోజా పువ్వులు ఇక్కడ పండించుచున్నానని తెలిపారు. అన్ని ఖర్చులు పోను ఎకరానికి లక్ష రూపాయలు ఆదాయం పొందుతున్నానని జిల్లా కలెక్టర్ కి వివరించారు, జిల్లాలోని రైతులందరూ ప్రభుత్వం అందజేయు రాయితీలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి జి చంద్రశేఖర్, ఎపి ఎంఐపి పిడి సుదర్శన్, ఉద్యాన అధికారి మహేష్ నాయక్, కొడికొండ ఆర్ఎస్కె రామకృష్ణ, మైక్రో ఇరిగేషన్ భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో రెండవ రోజు క్రీడలు..

## – ఉత్సాహంగా పాల్గొన్న పోలీసులు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా పోలీస్ స్పోర్ట్స్ , గేమ్స్ మీట్ - 2024 లో భాగంగా రెండవ రోజైన మంగళవారం కూడా క్రీడలు కొనసాగాయి. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ పరేడ్ మైదానం లో ఈ క్రీడలు జరుగు తున్నాయి. ఈరోజు యోగా మరియు వాలీ బాల్, బాస్కెట్ బాల్ , కబడ్డీ ఆటలు నిర్వహించారు. ఈ స్పోర్ట్స్ , గేమ్స్ మీట్ లో తలపడిన 7 బృందాలకు సంబందించిన సభ్యులు ఈ ఆటలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.



# కార్యకర్తలను పరామర్శించిన కొత్తకోట చక్రధర్ రెడ్డి



బుక్కపట్నం, మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండలం చెందిన కార్యకర్తలు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న పార్టీ యూత్ జోనల్ ఇంచార్జ్ కొత్తకోట చక్రధర్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించారు అక్కడ ఉన్న డాక్టర్లను వారి స్థితిగతులు అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు పోలీస్ శాఖ వారు ఈ కేసు పై విచారణ జరిపి బాధ్యతలకు న్యాయం జరిగేలా చూడాలని తెలియజేశారు బాధితులకు అన్ని విధాల అందగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## మాజీ సర్పంచ్ విశ్వనాథ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి



తాడిమర్రి, మేజర్ న్యూస్ : పిన్నదర్రి మాజీ సర్పంచ్ టిడిపి నాయకులు విశ్వనాథ్ మాతృమూర్తి బసినేని చెన్నమ్మ గత ఆదివారం అనారోగ్యంతో మృతి చెందిన సంఘటన తెలిసిందే విషయం తెలుసుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మంగళ వారం పిన్నదరి గ్రామానికి వెళ్లి విశ్వనాథ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ విశ్వనాథ్ మాతృమూర్తి చెన్నమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని అలాగే కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు నియోజకవర్గ బిజెపి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు డోలా రాజారెడ్డి తాడిమర్రి మండల కన్వీనర్ కూచి రామ్మోహన్ బత్తలపల్లి టిడిపి మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి ముదిగుబ్బ రమేష్ నాయుడు టిఎన్టియుసి జిల్లా ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్షమాజీ మండల కన్వీనర్ మల్లప్ప గారి కేశవరెడ్డి అల్లే పక్కిరా రెడ్డి పిన్నదరి మాజీ సర్పంచ్ కేశవ నారాయణ డీలర్ శంకరయ్య సదాశివ పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాలపై నిరంతర నిఘా కొనసాగించండి

### – పెద్దపప్పూరు పోలీసు స్టేషన్‌లో వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సమస్యాత్మక గ్రామాలపై నిరంతర నిఘా కొనసాగించాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. మంగళవారం ఆయన పెద్దపప్పూరు పోలీసు స్టేషన్ లో వార్షిక తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ, పోలీసుస్టేషన్, పరిసరాలను పరిశీలించారు. కీలక కేసుల పురోగతి, సి.డి ఫైళ్లను సమీక్షించారు. స్టేషన్ సిబ్బంది మాట్లాడారు. వారి సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే కఠినంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాజీ పడే ప్రసక్తే ఉండకూడదు. ప్రాపర్టీ నేరాల నియంత్రణకు కృషి చేయాలి. విజిబుల్ పోలీసింగ్ ముమ్మరం చేయాలి. సైబర్ నేరాలు, రోడ్డు భద్రతలపై ప్రజల్లో అవగాహన చేయాలి. గంజాయిపై ప్రత్యేక నిఘా వేయాలి. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయండి. అక్రమ మద్యం, నాటు సారా అక్రమాల కట్టడి కోసం ప్రత్యేక నిఘా వేయాలని సూచించారు. జిల్లా ఎస్పీతో పాటు తాడిపత్రి డీఎస్పీ రామకృష్ణుడు, పెద్దవడగూరు సి.ఐ రామసుబ్బయ్య, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్ , ఎస్సై నాగేంద్ర ప్రసాద్ వెళ్లారు.

## రిపబ్లిక్ డే క్యాంపునకు ఢిల్లీ వెళ్ళనున్న విద్యార్థి



లేపాక్షి, మేజర్ న్యూస్ : స్థానిక ఎంజెపి పాఠశాల యందు విద్యార్థికి అరుదైన గౌరవం దక్కింది 10వ తరగతి చదువుతున్న చెక్క జోగి మహేంద్ర ఢిల్లీలో జరుగు 2025 రిపబ్లిక్ డే లో నృత్య యోగా ప్రదర్శనలో పాల్గొంటారు. ఈ పాఠశాలలో అరుదైన గౌరవం విద్యార్థికి రావడంతో ఉపాధ్యాయులు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుందర్ రాజ్, జయసింహ నాయుడు, పాఠశాల సిబ్బంది, విద్యార్థి, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలధారణ భక్తులకు అన్న ప్రసాద వితరణ

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణ పరిధిలోని బెంగళూరు రోడ్డులో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో, మంగళవారం అయ్యప్ప మాలధారణ స్వాములకు హిందూపురం పట్టణానికి చెందిన మురళీకృష్ణ మడకశిరలో వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్న గేన్నె మురళీకృష్ణ కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత కుమారి, కోవిద్ కృష్ణ , గోహిత్ కృష్ణ, ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు దాతలకి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘన సన్మానం నిర్వహించి శ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులు వారికి వారి కుటుంబ సభ్యులకి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ మురళీకృష్ణ, కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, మరియు న్యూమరాలాజిస్ట్ సాయిరామ్, చందర్, తదితరులు పాల్గొన్నారు.



# వైద్య, ఆరోగ్యశాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం

### – ఎపి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ , వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జె .రాజారెడ్డి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖలు, ఆస్పత్రుల్లో పనిచేస్తున్న కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం చేస్తామని ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జె. రాజారెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 19 న విజయవాడలో జరిగిన ఏఐటియుసి అనుబంధ ఎపి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ , వర్కర్స్ యూనియన్ 6వ రాష్ట్ర మహాసభల్లో అనంతపురము ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న రాజారెడ్డి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాజారెడ్డి కి మంగళవారం స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో ఏఐటీయూసీ నగర సమితి ఆధ్వర్యంలో నగర అధ్యక్షులు చిరంజీవి అధ్యక్షతన అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ అనుబంధ యూనియన్ల నాయకులు రాజారెడ్డి ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ 1991 సం,లో విద్యార్థి నాయకునిగా ప్రారంభమైన నా రాజకీయ ప్రస్థానం నుండి ఇప్పటివరకూ నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం సాగిస్తామన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డుల కాంట్రాక్ట్ వ్యవస్థ రద్దుచేసి పర్మినెంట్ చేయడానికి పోరాటం సాగిస్తామన్నారు. రాష్ట్రంలో మూడు జోన్లుగా ఉన్న కాంట్రాక్టర్లు కార్మికులను దోపిడీ చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో కార్మికుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,జిల్లా ఉపాధ్యక్షులు నాగవేణి, శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి రాజు, నగర ఆఫీస్ బేరర్స్, నారాయణ, అక్బర్, వేణు, శివకృష్ణ, నాగరాజు, వెంకటేష్, శోభా పాల్గొన్నారు.



## కరెంట్ చార్జీల పెంపునకు నిరసనగా వైసిపి పోస్టర్లు విడుదల



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : వైయస్ఆర్ సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు హిందూపురం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త టిఎన్ దీపికా వేణు రెడ్డి మంగళవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో కరెంట్ చార్జీలు బాదుడుపై వైస్సార్సీపీ పోరుబాట పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్బంగా దీపికా వేణు మాట్లాడుతూ ప్రజలతో కలిసి వైయస్ఆర్‌సీపీ అధ్యక్షతన డిసెంబరు 27న తేదీన నిర్వహించే కార్యక్రమం కరెంట్ బాదుడే బాదుడుపై ఉద్యమంలో భాగంగా నియోజకవర్గ విద్యుత్ శాఖ అధికారుల కార్యాలయాల వద్ద ప్రజల తరఫున నిరసన వ్యక్తం చేస్తూ ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి కరెంటు చార్జీలు తగ్గించాలని వినతిపత్రం అందజేయడం జరుగుతుందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో కరెంట్ చార్జీలు పెంచను, ఇంకా తగ్గిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే ప్రజలపై వేల కోట్లు బాదుతున్న కూటమి సర్కార్ పై నిరసన కార్యక్రమానికి నియోజకవర్గం నుండి మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## జిల్లా వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలోని మంగళవారం ప్రభుత్వ ప్రాథమిక బాలుడు ఉన్నత పాఠశాల ఆవరణంలో జిల్లా వాలీబాల్ టోర్నమెంట్ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూల నుండి కాకుండా ఇతర జిల్లాల నుండి టోర్నీకి విచ్చేసిన వాలీబాల్ ఆటగాళ్లందరినీ పరిచయం చేసుకొని టోర్నీ ప్రారంభించారు. వాలీబాల్ టోర్నమెంట్లో టిడిపి నాయకులు పుట్టపర్తి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షురాలు సాకే యశోద రాయుడు సత్యసాయి జిల్లా తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి సామ కోటి ఆదినారాయణ , మండల అధ్యక్షుడు మల్ రెడ్డి బుక్కపట్నం మేజర్ పంచాయతీ సర్పంచ్ కత్తే నాగలక్ష్మి రాజు, మండల ప్రధాన కార్యదర్శి గంగాధర , టిడిపి టౌన్ కన్వీనర్ జంగం వెంకట్రాముడు డైట్ కళాశాల పిడి రామకృష్ణ, సాముకోటి ఈశ్వర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన వైసిపి నాయకులు



లేపాక్షి, మేజర్ న్యూస్ : మండలంలోని పలువురు నాయకులు సోమవారం తిరుపతిలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిశారు. లేపాక్షి మండలం వైస్ ఎంపీపీ అంజన రెడ్డి, పులమతి సర్పంచ్ సి అశ్వర్థ నారాయణ, హిందూపురం ఉదయ్ (లైఫ్ వాల్ చారిటబుల్ ట్రస్ట్), చరణ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : క్రిస్మస్ పండుగ వేడుకలను పురస్కరించుకొని క్రైస్తవ సోదర, సోదరీమణులకు జిల్లా ఎస్పీ వి రత్న క్రిస్మస్ శూకాంక్షలు తెలియజేశారు. పవిత్రమైన క్రిస్మస్ పండుగ రోజుల్లో మీ జీవితాలలో ఆనందం, సంతోషం శాంతి ప్రేమ అందరిలో కలగాలని ఆ భగవంతుని కృపతో అందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ, జిల్లా ప్రజలకు, పోలీస్ కుటుంబాలకు, మీడియా మిత్రులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీ నలంద పాఠశాలలో మంగళ వారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషధారణలో చేప ట్టిన పరమత సహనం అనే నాటక ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆ పాఠశాల డైరెక్టర్ ఎండీ రవి మాట్లాడుతూ... ప్రతి మతాన్ని, కులాన్ని, ఆచారాలను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జయంతి

పరిగి మేజర్ న్యూస్:మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జయంతి సందర్భంగా బీజేపీ సుపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించి%శీ%ది. బీజేపీ పరిగి మండలం కన్వీనర్ బంగారు చంద్ర ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి వాజపేయి చిత్ర పటానికి పూలమాలలు వేశారు. అనంతరం మాజీ ప్రధాని శ్రీ అటల్జి జీవిత విశేషాలు పరిపాలన పై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది ఇందులో సుమారు 150 మంది విద్యార్థులు పోటీ పడగా ముగ్గురు విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు

# హంద్రీ-నీవా కాలువ మరమ్మతు పనులు

**-కోటి 20లక్షలు మంజూరు చేసిన మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే బాలకృష్ణ**
**పనులు ప్రారంభించిన తేదేపా నాయకులు వెంకటేశ్వరరావు**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని హంద్రీనీవా కాలువ పనులు తెలుగుదేశం సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు చేపట్టారు. ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్న విధంగా నిలిచిపోయాయి. రైతులు కష్టాలు కన్నీరు పంటలు పండగ కడ గండ్లుగా మిగిలిపోయాయి. సోమందేపల్లి ఆయకట్టుకు సంబంధించి దాదాపు 500 ఎకరాలు వరి, రాగి, సజ్జలు పండిస్తారు. చెరువులో, హంద్రీనీవా కాలువలో సమృద్ధిగా నీరు ఉన్న నీరు పారుతున్న అన్నదాతకు కన్నీళ్లు మిగిలాయి. మండల కేంద్రంలోని హంద్రీ-నీవా కాలువకు మరమ్మత్తులు (గండ్లు పూడుక) చేయకపోవడంతో నీరు వృధాగా పోయి సగానికి పైగా పొలాలలో నీరందక పంటలు పండక బీడు భూములుగా మారాయి. ఈ నేపథ్యంలో హంద్రీ నీవా కాలువ మరమ్మత్తు పనులు పనులు ప్రారంభించారు సీనియర్ తేదేపా నాయకులు వెంకటేశ్వరరావు మంగళవారం ఉదయం నక్కలగుట్ట సమీపంలోని హంద్రీ-నీవా కాలువ వద్ద హిటాచికి పూజలు చేసి, పనులు ప్రారంభించారు. తేదేపా నాయకులు వెంకటేశ్వరరావు హిందుపురం పార్లమెంటు కార్యవర్గ సభ్యులు నీరు గంటి చంద్రశేఖర్ గత కొద్ది రోజులుగా రైతులు తమ సమస్యను మంత్రి సవితమ్మ, హిందుపురం ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే స్పందించిన మంత్రి సవితమ్మ ఎమర్జెన్సీ నిధుల క్రింద ఒక కోటి ఇరవై లక్షలు మంజూరు చేయించారు. హంద్రీనీవా పనులు బుధవారం నీటి పారుదల అధికారులు, కాంట్రాక్టర్ నడుమ కాలువ మరమ్మత్తు పనులు ప్రారంభమయ్యాయి.ఇందులో భాగంగా నాయకులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సోమందేపల్లి నుండి హిందుపురం వరకు,హంద్రీ-నీవా కాలువకు 8చోట్ల గండ్లు పడ్డాయని వాటిని గుర్తించి వెంటనే మరమ్మత్తు చేసి కాలువ ద్వారా రైతుల పంట పొలాలకు నీరు అందించే ప్రక్రియ మొదలుపెట్టారు. అన్నదాత కన్నీరు పెట్టకూడదని మంత్రి సవితమ్మ సంకల్పించారని 15 రోజులలో గండ్లు పూడ్చడం కాలువ మరమ్మత్తు పనులు పూర్తి చేస్తామన్నారు. ఇందులో భాగంగ హిందుపురం పార్లమెంటు తేదేపా కార్యదర్శి నీరుగంటి చంద్ర మాట్లాడుతూ ప్రజలు, రైతులు, కార్మికులు అందరి మంచి కోరుతూ మంత్రి సవితమ్మ ఆదేశాలతో ఈ పనులు చేపట్టారని, కూటమి ప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని, త్వరలో హంద్రీ-నీవా కాలువ ద్వారా రైతుల పంట పొలాలకు నీరు అందిచడం జరుగుతుందని, సియం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్, ఎమ్మెల్యే బాలకృష్ణ, మంత్రి సవితమ్మలకు రైతుల తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వడ్డే సూరి, మద్దలేటి, పేద్దకోడిపల్లి ప్రకాష్, గణేష్, రైతులు, తేదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మానవ హక్కుల జోనల్ అధ్యక్షురాలుగా గొర్తి భారతీదేవి

**-మానవ హక్కుల పరిరక్షణ కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తా**



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి సౌత్ ఇండియా జోనల్ అధ్యక్షురాలుగా ధర్మవరంకు చెందిన గొర్తి భారతీదేవి ఎంపికయ్యారు. ఈ మేరకు అంతర్జాతీయ మానవ హక్కుల సమితి ఫౌండర్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ హెచ్ఎండి ముజాహిద్ నుండి ఆదేశాలు అందాయి. గొర్తి భారతీదేవి కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవలో ముందుంటున్నారు. ధర్మవరంలో కష్టాల్లో ఉన్నవారికి కొండంత అండగా ఉంటూ సహాయం కోరిన వారికి చేయూతనందిస్తూ కుటుంబాలకు ఆ సంస్థలకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. గొర్తి భారతీదేవి భర్త గొర్తి సుధాకర్ నాయుడు కూడా భార్య సేవా కార్యక్రమాలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారు . అనంతరం వర్తి భారతీదేవి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జాతీయ అధ్యక్షుడికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# గర్భిణులకు అన్నదానం..

**కాబోయే తల్లులకు పౌష్టిక ఆహారం అందించిన చేనేత సిసి హరి**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సృష్టికి మూలమైన అమ్మ బాగుండాలని, రాబోయే తరం బలంగ ఉండాలని ఆకాంక్షిస్తూ మంగళవారం నేసే కులస్తులైన తొగట, పద్మశాలీ, దేవాంగం వారు సోమందేపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు అన్నదానం చేసారు, ఈ సందర్భంగా సోమందేపల్లి మండల తొగటవీర క్షత్రియ సంఘం అధ్యక్షుడు సిసి హరిదాస్ తన తండ్రి సిసి రంగయ్య, కుమారుడు ధనుంజయల గ్నాపకార్థం ఈ సేవా కార్యక్రమం మోదలెట్టామని, సృష్టికి మూలమైన అమ్మకు మంచి పౌష్టిక ఆహారం అందించాలని, రాబోయే తరానికి బలంగ తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ హరి కుమార్ మరియు డాక్టర్ ఓంకార్, టీడీపీ సీనియర్ నాయకుడు తూముకుంట వెంకటరాముడు, సీసీ హరి, ఎగువెంటి రామాంజనేయులు, రంగన రవి. మాదన భాస్కర, రంగన గంగాధర, రంగన ఉపేంద్ర, గట్టు మహేంద్ర, రంగన గోపాల్, ఆకుల అనిల్, దాసరి దామోదర్, పల్లా నరసింహులు, ఎర్రజోడు బాలాజీ, సురేష్, బద్దెల పవన్ కుమార్, రంగన దామోదర్, జక్కా అనిల్, గోలూరు గణేష్ పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలకు ఫ్లెక్సీ ఏర్పాటుకు నో పర్మిషన్

**-మీ అభిమానాన్ని పట్టణ అభివృద్ధి కోసం ఖర్చు చేయండి**
**- మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి**



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** న్యూ ఇయర్ వేడుకలకు తాడిపత్రి పట్టణంలోఫ్లెక్సీ ఏర్పాటు కు మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి నో పర్మిషన్ అన్నారు. పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభిమానులు, కార్యకర్తలు,నాయకులు జేసీ ఫ్యామిలీ కోసం అనవసరంగా డబ్బులు ఖర్చు పెట్టి ఫ్లెక్సీలు వేయవలసిన అవసరం లేదన్నారు. ఇంటి వద్దకు పండ్లు, పూలు తీసుకురావడం అలాంటివి కూడా నిషేధం అన్నారు. డబ్బును అనవసరంగా ఖర్చు పెట్టకుండా మీ యొక్క అభిమానాన్ని తాడిపత్రి పట్టణ అభివృద్ధి కోసం ఖర్చు పెట్టాలన్నారు. అలా ఏదైనా సహకరించాలి అనుకుంటే న్యూ ఇయర్ రోజున ఒక బాక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని మీకు తోచినంతలో సహకరించాలని ఆయన తెలిపారు. ఈ వచ్చిన మొత్తాన్ని, ఎమ్మెల్యే సహకారంతో మరికొంత మొత్తాన్ని కలుపుకొని పార్కును అభివృద్ధి చేస్తామన్నారు. పార్కులో పిల్లల కోసం మరి కొన్ని ఆట వస్తువులు ఏర్పాటు చేస్తామన్నారు.

**న్యూ ఇయర్ వేడుకలలో**
**మహిళల ఆనందానికి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ**
**-పురుషులకు నో ఎంట్రీ**

మహిళల ఆనందం కోసం ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని చుక్కలూరు రోడ్డు బ్రిడ్జి వద్దనున్న జెసి పార్క్ నందు మహిళల కోసం ప్రత్యేకంగా న్యూ ఇయర్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రి 7 గంటల నుంచి 12 గంటల వరకు మహిళలు, చిన్నారుల కోసం న్యూ ఇయర్ వేడుకలు సంతోషంగా జరుపుకోవడానికి ప్రత్యేకమైన ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.అలాగే ఫుడ్ కౌంటర్లు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అక్కడే కొని తినవచ్చు అన్నారు. ఈ కార్యక్రమాలకు పురుషులు ఎవరే గాని రాకూడదని ఆయన హెచ్చరించారు. పట్టణ ప్రాంత మహిళలు, చిన్నారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా టీవీ5 మధుసూదన్ ఏకగ్రీవ ఎన్నిక



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా టీవీ 5 మధుసూదన్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. మంగళవారం త్రిపుర రిసోర్స్ ఆవరణంలో సమావేశమై ఏకగ్రీవంగా మీడియా నియోజ కవర్గ అధ్యక్షులుగా మధుసూదన్, ఉపాధ్యక్షులుగా హరి, చరణ, కార్యదర్శిగా మురళీధర్, గౌరవాధ్యక్షులుగా టీవీ9 అరుణ్ ఎన్నికయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తామని కమిటీ ఏపీడబ్ల్యూజే కమిటీలు భాగస్వాములు ఉంటుందని వివరించారు.

# విద్యార్థికి విద్య, క్రీడలు ఎంత అవసరమో క్రమశిక్షణ కూడా అంతే అవసరం

**- మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి**



**తాడిపత్రి మేజర్ న్యూస్:**విద్యార్థికి విద్య, క్రీడలు ఎంత అవసరమో క్రమశిక్షణ కూడా అంతే అవసరమని విద్యార్థులతో మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. తాడిపత్రి పట్టణ పరిధిలోని కడప రోడ్డు నందు ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన ఆటల పోటీల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు.విద్యార్థుల ను ఉద్దేశించిన ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంత దోహదపడుతాయని అని అన్నారు. ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే పట్టుదల,స్వయంకృషి ఉండాలన్నారు. జీవితంలో విజయం సాధించాలని ప్రతి ఒక్కరి కి దృఢ సంకల్పం ఉండాలని తెలిపారు. అనంతరం ఆయన క్రీడలను విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగరాజు, మరియు ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్స్ పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలు స్ఫూర్తిదాయకం...

**-చర్చి పాస్టర్ బాలరత్న**
**-క్రిస్మస్ సందర్భంగా కేకును కట్ చేసిన టిడిపి నాయకులు..**



**రామగిరి మేజర్ న్యూస్:** క్రీస్తు బోధనలు స్ఫూర్తిదాయకం అని రామగిరి చర్చి పాస్టర్ బాలరత్న పేర్కొన్నారు. మండలంలోని రామగిరి బాప్టీస్ సంగం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరామ్ ఆదేశాలు మేరకు నియోజకవర్గంలోని ప్రతి చర్చికి క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులకు శు భాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ప్రార్థన మందిరానికి కేకులను పంపించడం జరిగింది . ఈ సందర్భంగా మండలంలోని చర్చి ఫాదర్ కు కేకును అందజేయడం జరిగింది . చిన్నారులు క్రైస్తవ సోదరుల మధ్య కేకును కట్ చేసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పరిటాల సునీతమ్మ వారి కుటుంబం ,ప్రజల సంక్షేమం కోరుతూ ప్రార్థనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగిరి టిడిపి నాయకులు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగకు ముస్తాబైన చర్చిలు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : క్రీస్తు జన్మదినం సందర్భంగా నేడు క్రిస్మస్ పండుగ వేడుకలకు మండల కేంద్రంలోని సి అండ్ఐజి మిషన్ చర్చితో పాటు పలు చర్చిలు ముస్తాబయ్యాయి. క్రైస్తవులు తమ ఇళ్ల లోనూ క్రిస్మస్ చెట్లు, స్టార్ లు, రంగు రంగుల కాగితాలు, విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా బుధవారం ఉదయం క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నట్లు సిఅండ్ఐజి మిషన్ చర్చి పాస్టర్ రెవరెండ్ డాక్టర్ జయానందం, కార్యదర్శి దార్ల రాజ శేఖర్, సంయుక్త కార్యదర్శి కె.బాల రాజు, కమిటీ సభ్యులు ఎం యు వినయ్ కుమార్, ఎం.సునీల్ కుమార్ తెలిపారు. క్రిస్మస్ ముందు రోజు సందర్భంగా మంగళ వారం రాత్రి మండల కేంద్రంలోని సి అండ్ ఐ జి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం క్రిస్మస్ కేరల్స్ నిర్వహిస్తూ ఊరంతా తిరిగి ప్రత్యేక పాటలు పాడుతూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులు క్రిస్మస్ వేషధారణలో అలరించారు. చిన్నారి పాల్ జోనాథన్ క్రిస్మస్ తాత (శాంటా క్లాజ్) వేషధారణలో ఆకట్టుకున్నాడు.

## కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం



పరిగి మేజర్ న్యూస్:పరిగి మండలం ఊటూకురు గ్రామంలో జనసేన సైనికుడు నరసింహమూర్తి అనారోగ్యంతో ఇటీవలే మరణించారు. నరసింహమూర్తికి భార్య ఇద్దరు చిన్నపిల్లలుఉన్నారు ఆనిరుపేద కుటుంబానికి అన్ని రకాలుగా జనసేన పార్టీ అండగా ఉంటుందని జిల్లా ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ డెవలప్మెంట్ చైర్మన్ టీసి వరుణ్ జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య చరవాణిని ద్వారా నరసింహమూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించారు జిల్లా సంయుక్త కార్యదర్శి మోదశివ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో రమేష్ నారాయణస్వామి విష్ణు కుమార్ అశ్వత్తనారాయణ గిరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## 26న కిరికెరలో అయ్యప్ప స్వామి మండల పూజ



హిందూపురం మేజర్ న్యూస్: రూరల్ మండల పరిధిలోని కిరికిరి గ్రామపంచాయతీ వినాయక్ నగర్ లో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈనెల 26న అయ్యప్ప స్వామి 49 వ మండల పూజ మహోత్స కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు హరికృష్ణ, కుమార్ స్వామి, సడియప్పన్, కృష్ణమూర్తి, శ్రీనివాసులు, మదన గోపాల్ రెడ్డి,మూర్తి లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో పురాణతమైన ఆలయంలో ప్రతి ఏడాది నిర్వహించే అయ్యప్ప స్వామి మండల పూజ కార్యక్రమానికి ఓ ప్రత్యేక స్థానం ఉందన్నారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా కన్నిస్వాములు వస్తే ఎంతో ప్రాధాన్యత ఉంటుందన్నారు. మాల ధరించిన అయ్యప్ప స్వామి భక్తులు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

## చీడ పురుగుల బారి నుండి పంటలను రక్షించుకోవాలి

### - జిల్లా వ్యవసాయాధికారి వై.వి. సుబ్బారావు

తాడిమర్రి , మేజర్ న్యూస్ బీ కంది ఉలవ పంటలలో చీడపీడల ను నివారించి పంటలను రక్షించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి వైవి సుబ్బారావు రైతులకు సూచించారు. మంగళవారం మండలం పరిధిలోని యం. అగ్రహారం గ్రామంలో కంది మరియు ఉలవ పంటలను రైతులతో కలసి పరిశీలించారు. ఆయా పంటలలో దిగుబడి అంచనాల వివరాలను గూర్చి రైతులను అడిగి తెలుసుకున్నారు. అధిక దిగుబడుల కొరకు ఎరువుల యాజమాన్యం , సమయానికి చీడపురుగుల నుండి పంటల సంరక్షణ యొక్క ప్రాధాన్యతను గూర్చి రైతులకు వివరించడం జరిగింది. అంతే కాకుండా యం.అగ్రహారం గ్రామ పరిధిలో %=ాణ% పథకం క్రింద మంజూరైన వలసమని యంత్రాన్ని ధర్మవరం సహాయ వ్యవసాయ సంచాలకులు ధర్మవరం కృష్ణయ్య తో కలిసి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రమాదేవి, రైతు సేవా కేంద్రం సిబ్బంది విజయ్, గౌతమి, నిజాముద్దిన్ , అగ్రహారం రైతులు పాల్గొన్నారు.

## చౌక ధాన్యపు డిపోలో చోరీ



హిందూపురం మేజర్ న్యూస్ : పట్టణంలోని కంసల పేట లోఉన్న ఓ ప్రభుత్వ చౌక ధాన్యపు డిపోలో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఈ సందర్భంగా సోమవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు స్టోర్ తలుపుల కు వేసిన బీగాలు పగలగొట్టి లోపలికి చొరబడి 50 కేజీలు బరువు గల 10 బస్తాల బియ్యం 50 కేజీల చక్కెర దోచుకెళ్లారు. మంగళవారం ఉదయం సమీప వాసులు గుర్తించి స్టోర్ డీలర్ కు సమాచారం అందించారు.రాత్రిలో మూసిన తలపులు ఉదయం తెరచుకోవడం తో లోపలికి వెళ్లి చూడగా 10 బియ్యం ప్యాకెట్లు 50 కేజీలు చక్కెర దొంగలించడంతో స్టోర్ డీలర్ ఆందోళనకు గురయ్యారు .ఈ సంఘటనపై టూ టౌన్ పోలీసులకు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన ఎన్ పి కుంట గ్రామంలో మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పొలం పొలం పిలుస్తోంది కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బాలు నాయక్ మాట్లాడుతూ పశువుల్లో వచ్చే సీజనల్ వ్యాధులపై పాడి రైతులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇందులో భాగంగా గొర్రెల లో వచ్చే బొబ్బ ల వ్యాధి నివారణకు షీప్ ఫాక్స్ వ్యాక్సినేషన్ తప్పనిసరిగా వేయించుకోవాలని అలాగే సరకా వ్యాధి నివారణకు పిపిఆర్ వాక్సినేషన్ వేయించుకోవాలని వారు సూచించారు. అలాగే ఆవులు గేదెల్లో వచ్చే ముద్ద చర్మవ్యాధులకు గోట్ ఫాక్స్ వాక్సినేషన్ వేయించాలని సూచించారు. అలాగే కోళ్ల పెంపకంలో కొక్కెర వ్యాధి నివారణకు వాక్సినేషన్ తప్ప కుండా వేయించు కోవాలని సూచించారు.అలాగే పాడి రైతులందరూ బహు వార్షిక పశుగ్రాస పెంపకం చేపట్టాలని ఇందులో భాగంగా 50 సెంట్లలో సాగు చేసే గ్రాసానికి ప్రభుత్వం తరపున సబ్సిడీ అందిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవ సాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కంది పంట పండించే ప్రతి రైతు సేవ కేంద్రంలో రైతుల దగ్గర నుండి విత్తన సేకరణకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి తెలియజేశారు. అలాగే క్రాప్ ఇన్సూరెన్స్ సంబంధించి వరి వేరుశనగ సాగు చేస్తున్న రైతులు ఈ నెలాఖరులోగా పంటల బీమా చేయించుకోవచ్చని తెలియజేశారు. అలాగే వచ్చేనెల జనవరి 10 లోపు పంట వేసిన ప్రతి రైతు ఈ పంట నమోదు చేయించుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ఏటీఎం మౌనిక, వ్యవసాయ రంగంలో సాంకేతికతను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమానికి రైతు సేవా కేంద్రం సిబ్బంది ధనలక్ష్మి, యుగంధర్, రైతులు పాల్గొన్నారు.

## ఐదేళ్లు గడుస్తున్నా సోమలాపురం ఉన్నత పాఠశాలకు గేట్లు లేవు

### - హెచ్ఎం నిర్లక్ష్యంతోనే అంటున్న స్థానికులు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని సోమలాపురం ఉన్నత పాఠశాలకు ఐదేళ్లు గడుస్తున్న గేట్లు లేవు. స్థానిక ప్రజల వివరాల ప్రకారం 2021-2022 నాడు- నేడు కింద రెండు అదనపు గదుల నిర్మాణాలకు ఒక్కో గదికి రూ. ఐదు లక్షలు కేటాయించారు. అయితే అర్ధాంతరంగా పాఠశాలలో అదనపు గదులు నిర్మాణం చేపట్టలేక పోయారు. అర్ధాంతరంగా ఆగిన అదనపు గదుల నిర్మాణంలో అవకతవకులు జరిగినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. సోమలాపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులు చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల నుంచి హడగలి, బాధనహాల్, చెర్లోపల్లి, హెుస గుడ్డం తదితర గ్రామాల నుంచి సోమలాపురం ఉన్నత పాఠశాలకు విద్యార్థులు వస్తుంటారు. ఈ నేపథ్యంలో దాదాపు 500 పైచిలుకు విద్యార్థులు ఉన్న కనీస భవనాలకు కరువయ్యాయి. ఇరుకు గదుల్లో కూర్చుంటూ విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నట్లు విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా కనీసం పాఠశాలకు గేట్లు లేకుండా ఉండడంతో చీకటి కాగానే అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు స్థానికంగా ఉండే ప్రజల ఆరోపిస్తున్నారు. బడి గేట్లు విషయంపై హెచ్ఎం శ్రీదేవి ను అడగగా నాకేమీ తెలియదు అంటూ వెల్లబోసినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి బడి గేట్లు, అర్ధాంతరంగా ఆగిపోయిన నాడు నేడు నిర్మాణ భవనాలు, పూర్తి చేయలని విద్యార్థులు తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయంపై ఎంఈఓ 2 సన్వర్ భాష భాషను వివరణ కోరగా సమస్య మా దృష్టికి రాలేదు. పాఠశాల హెచ్ఎం ప్రపోజల్ పెట్టకపోవడంతో ఆగినట్లు బడి గేట్లు ఆగినట్లు ఆయన తెలిపారు. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ త్వరలోనే ఆగిన భవనాన్ని నిర్మాలను పూర్తి చేస్తామని సూర్యకు వివరించారు.

## ఢిల్లీ రైతుల ఆమరణ నిరాహార దీక్షకు పురం ప్రజా సంఘాల సంఘీభావం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందుపురం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ లో క్యాండిల్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఢిల్లీలో రైతుల హక్కుల కోసం పోరాడుతున్న సర్దార్ జగ్జిత్ సింగ్ దలైవాల్ ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా డిసెంబరు 24న సాయంత్రం 5గంటలకు దేశవ్యాప్తంగా క్యాండిల్ మార్చ్ నిర్వహించారు. దేశ ప్రజలందరూ తమ గ్రామాలు/నగరాలు, పాఠశాలలు మరియు కళాశాలల్లో క్యాండిల్ మార్చ్ నిర్వహించడం ద్వారా సర్దార్ జగ్జిత్ సింగ్ దల్లేవాల్కు మద్దతు తెలిపారు. ఇందులో భాగంగా దీనిలో భాగంగా సర్దార్ జగ్జిత్ సింగ్ దలైవాల్ ఆమరణ నిరాహార దీక్ష కు ప్రజాసంఘాలు మరియు అఖిల భారత టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులపై నల్ల చట్టాలు ప్రయోగించి దాదాపు 700కుపైగా రైతుల ఉసురు తీసిందని వారి త్యాగాలతో నల్ల చట్టాలు వెనక్కి తీసుకున్నా రైతుల సమస్య లపై వాగ్దానం చేసిన కేంద్ర ప్రభుత్వం డిమాండ్ల ను తీర్చలేదని రైతుల డిమాండ్ల సాధన కోసం సర్దార్ జగ్జిత్ సింగ్ దలైవాల్కు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. ఆమరణ నిరాహార దీక్షలో సర్దార్ జగ్జిత్ సింగ్ దలైవాల్కు ప్రాణాలు పోతే కేంద్రం బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సోమశేఖర్ రెడ్డి, చైతన్య గంగిరెడ్డి, వైసీపీ నాయకులు అమానుల్లా, ఆర్ ఎస్ పి నాయకులు శ్రీనివాసులు,కాంగ్రెస్ నాయకులు జమీల్, ఫయాజ్ ముసవ్విర్, బీఎస్పీ హరి, సిక్కు రైతులు పల్వీందర్ సింగ్. ఎమ్ ఎస్ ఎఫ్ నాయకులు పాల్గొని కొవ్వొత్తుల ర్యాలీ తో ఆమరణ నిరాహార దీక్షలో సర్దార్ జగ్జిత్ సింగ్ దలైవాలుకు సంఘీభావం తెలిపారు.

## గోడ కూలి వ్యక్తి దుర్మరణం



కదిరి టౌన్, మేజర్ న్యూస్: కదిరి రూరల్ మండలం చలమ కుంట్లపల్లి అంబేద్కర్ నగర్ కు చెందిన గంగులప్ప (48) కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండేవారు. రోజువారీ దినచర్య లో భాగంగా మంగళవారం ఉదయం కదిరి పట్టణంలో రాజీవ్ గాంధీ నగర్ లో ఒక ఇంటిని కూల్చడానికి ఒప్పందం తీసుకొని ఆ ఇంటి గోడలు తొలగిస్తుండగా ఇంటి ప్రహరీ గోడ కూలి మీద పడడంతో గంగులప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి. మృతుడి కి భార్యతో పాటు ముగ్గురు కుమారులు సంతానంగా ఉన్నారు. మృతి వార్తను తెలుసుకున్న కుటుంబ సభ్యులు సంఘటన ప్రాంతానికి చేరుకొని విలపించారు. ఇంటి పెద్దదిక్కును కోల్పోయామని రోదిస్తూ.. మాకు ఇంకా ఎవరు దిక్కు ఎవరంటూ కుటుంబ సభ్యులు బోరుమని కన్నీటి పర్యంతమయ్యారు. పట్టణ పోలీసులు సంఘటన ప్రాంతాన్ని పరిశీలించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, శవాన్ని పోస్టుమార్టం కదిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# కూటమి ప్రభుత్వంలో.. కరెంట్ బిల్ పట్టుకుంటే షాక్

**- ఆరు నెలల్లో రూ.75వేల కోట్లు రుపాయలు అప్పులు.. - కార్పోరేట్ వ్యక్తుల జేబులు నింపేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర..**

**- 27న వైయస్సార్‌సీపీ పోరుబాటకు తరలిరండి.. - వైసీపీ జిల్లా టాక్స్ ఫోర్స్ సభ్యులు బీసీ రమేష్ గౌడ్**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో.. కరెంట్ బిల్ పట్టుకుంటే షాక్ తగిలి విదంగా ఉందని వైసీపీ అనంతపురం జిల్లా టాక్స్ ఫోర్స్ సభ్యులు బీసీ రమేష్ గౌడ్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో కరెంటు బిల్లుల పేరుతో ప్రజలపై పెద్ద ఎత్తున భారం మోపడాన్ని నిరసిస్తూ.. ఈనెల 27న వైయస్సార్‌సీపీ పోరుబాట కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో భాగంగానే అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన ఉదయం 10గంటలకు స్థానిక పాతవూరు నందు బ్రహ్మంగారి దేవాలయం నుండి పవర్ ఆఫీసు వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ అందుబాటులో ఉన్న అధికారులకు వినతిపత్రం అందించే కార్యక్రమం చేపట్టడం జరిగుందన్నారు. ఈ కార్యక్రమానికి రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ప్రజలకు మద్దతివ్వాలని తెలియజేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు చంద్రమోహన్, రామ్మోహన్‌గౌడ్, బెస్త వెంకటేశులు, తాడిమూరు నరేంద్ర, హేమకిరణ్, అంకే తేజ, ఎస్సీ జిల్లా ఉపాధ్యక్షులు లబ్బే రాఘవ, మైనార్టీ సెల్ విభాగం హిదయతుల్లా, రమేష్, చంద్రాయుడు, భాస్కర్, బోయ రవి, వెంకి, నాని, రూపు, వినీత్, వంశీ, మోమన్, గణేష్, మారుతి, శ్రీశ్కెలం రాఘవ, బాలాజీ, నరసింమారెడ్డి, ఇమ్రాన్, వెంకీ, నాగేంద్ర, మోనా తదితరులు పాల్గొన్నారు.

# రాయదుర్గం సుందరీకరణకు సహకరించండి

**- తాగునీరు, వీధి దీపాల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యం- సుదీర్ఘమైన ప్రణాళికతో ముందుకు వెళ్దాం**

**- మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో ఎమ్మెల్యే కాలవ - ఏకగ్రీవంగా బడ్జెట్ ఆమోదం**



**రాయదుర్గం ,మేజర్ న్యూస్ :** భావితరాలు గుర్తుపెట్టుకునే విధంగా రాయదుర్గం పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని , అందుకు.మీరు కూడా సహకరించాలని రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోరాళు శిల్ప అధ్యక్షతన మంగళవారం జరిగిన బడ్జెట్ ప్రత్యేక సమావేశానికి ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బడ్జెట్‌ను మున్సిపల్ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. అదేవిధంగా సాధారణ సమావేశంలో నిర్వహించిన అజెండా అంశాలను సైతం ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ భవిష్యత్ తరాలు హర్షించే విధంగా రాయదుర్గం పట్టణాన్ని తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. అందుకు మీరు కూడా సహకరిస్తే సుదీర్ఘమైన ప్రణాళికతో ముందుకు వెళ్దా మన్నారు. రాయదుర్గం మండలం ఉడేగోళం నుంచి బళ్లారి బైపాస్ వరకు హాఫ్ రింగ్ రోడ్ నిర్మాణం పనులు పూర్తి అయితే ట్రాఫిక్ సమస్య పరిష్కారం కావడంతో పాటు రాయదుర్గం పట్టణ రూపురేఖలు మారుతాయన్నారు. మున్సిపల్ పాలకవర్గంతోపాటు వ్యాపారస్తులు, ప్రజలు సహకరిస్తే బళ్ళారి రోడ్డు విస్తరణ పనులు చేపడతామన్నారు. పాత మున్సిపల్ కార్యాలయాన్ని తొలగించి దాని స్థానంలో ఆకర్షణీయమైన వాణిజ్య సముదాయ భవన నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. రాయదుర్గం పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అదనంగా నిధులు తీసుకువచ్చి మేధావులతో చర్చించి మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేసి దాన్ని అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు. పురపాలక సంఘం ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడంతో పాటు అందమైన ఆకర్షణీయమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు కౌన్సిలర్లు, వ్యాపారస్తులు, ప్రజలు సహకరించాలని కోరారు. పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కరించడంతోపాటు వీధి దీపాల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చేర్మెన్లు శ్రీనివాస్ యాదవ్ , వలిభాష , మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, అర్బన్ సీఐ జయానాయక్ , కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గ ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలియజేశారు. క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని క్రైస్తవ సోదరీ, సోదరీమనులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మంగళవారం ఎమ్మెల్యే ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీస్తు జననం శాంతికి సంకేతమని,తన జీవితం,మరణం ద్వారా ఈ లోకానికి సరైన మార్గాన్ని ఏసు ప్రభువు చూపారని తెలిపారు. ప్రేమ, కరుణకు ప్రతీక ఏసు ప్రభువని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా క్రిస్టియన్ సంస్థలు సేవాతత్పరతతో ముందుకు సాగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ స్వార్థాన్ని వీడితేనే సమ సమాజ స్థాపన సాధ్యమవు తుందని తెలిపారు. సమాజంలో చెడునుపక్కన పెట్టి మంచిని పెంపొందించాలని సూచించారు. ఏసు క్రీస్తు బోధనలు సన్మార్గంలో నడిచేలా చేస్తాయని పేర్కొన్నారు. ప్రపంచ మానవాళికి శాంతియు తమైన, ప్రేమ పూర్వకమైన జీవన మార్గాన్ని ఉపదేశించి సమాజాన్ని సంస్కరించిన యుగకర్త ఏసు ప్రభువు అని అన్నారు. క్రీస్తు చరిత్ర పవిత్రం అని ఆయన జన్మదినం సర్వ మానవాళికీ పవిత్రదినం అని ఎమ్మెల్యే తెలియజేశారు.

## జనవరి 2, 3న కేంద్ర కరువు బృందాల పర్యటన

**- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఏవి సుబ్బారావు**



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ఖరీఫ్ సీజన్ లో ఏర్పడ్డ వర్షాభావ పరిస్థితి కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల లోని పరిస్థితిని సమీక్షించడానికి జనవరి 2,3 తేదీలలో కేంద్ర కరువు బృందాలు ఉమ్మడి జిల్లాలో పర్యటించనున్నట్లు అందులో భాగంగా ముందస్తు చర్యలకు నిమిత్తం మండలం లోని జెకె పల్లి, సంకే పల్లి లలో పర్యటించడం జరిగిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఏవి సుబ్బారావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల్లో ముదిగుబ్బ మండలం ఉందని, ఈ ప్రాంతం లో కేంద్ర కరువు బృందం పర్యటించే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యల్లో భాగంగా మంగళ వారం తాము పర్యటించం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ సత్యనారాయణ, ఏవో లక్ష్మీ నరసింహ ఏఈఓ మనోహర్, పలు రైతులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116



## సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించన బీజేపీ నాయకులు

నంబులపూలకుంట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన ఎన్‌పీకుంటలో బీజేపీ నాయకులు బాబ్‌జాన్ 2025 నూతన సంవత్సర సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు బాబ్‌జాన్ మాట్లాడుతూ సూర్య దినపత్రికా అనతి కాలంలోనే ప్రజలకు చేరువైందని, వాస్తవాలను ప్రచురిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా వార్తా కథనాలు ప్రచురిస్తూ పరిష్కారం కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అగ్రగామి పత్రికగా నిలవాలని, ఈ సందర్భంగానే సూర్య యాజమాన్యం, పాత్రికేయులకు, మండల బీజేపీ నాయకులకు ముందుస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్‌పీకుంట మండల సూర్య రిపోర్టర్ ప్రభాకర్‌తో పాటు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## సూర్య నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్ఐ

తనకల్లు, మేజర్ న్యూస్ : నేటి దినపత్రిక సూర్య 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక పోలీస్ స్టేషన్ యందుఎస్ఐ గోపి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సూర్య దినపత్రిక వాస్తవాలను ప్రచురిస్తూ.. ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తోందని కొనియాడారు. ఈ సందర్భంగానే యాజమాన్యం, పాత్రికేయులకు, తనకల్లు మండల ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోతనకల్లు సూర్య రిపోర్టర్ శివశంకర్,ఏఎస్ఐ నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, పోలీస్ సిబ్బంది నారాయణస్వామి, వెంకటేష్, సుబ్బారెడ్డి, వెంకి, రామాంజినేయులు, ఖాదర్‌బాషా, రమేష్ నాయక్ పాల్గొన్నారు.



# సిపిఐ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి కేశవరెడ్డి పిలుపు**



**కూడేరు, మేజర్ న్యూస్ :** సిపిఐ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని, సిపిఐ జిల్లా కార్యదర్శి బి కేశవరెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం ఆయన కూడేరులో విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్ 26వ తేదీన దేశవ్యాప్తంగా సిపిఐ పార్టీ శతవార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని అందులో భాగంగా కార్యచరణ సమావేశాన్ని.నిర్వహించుకుంటున్నామన్నారు. కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26, 1925 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్ లో ప్రారంభించడం జరిగిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిర్బంధంలో పుట్టి పెరిగిన పార్టీ అన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్రం రావాలని పిలుపునిచ్చినటువంటి ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. దేశవ్యాప్తంగా కష్టజీవులు,శ్రమజీవులు తరపున నిలబడినటువంటి పార్టీ అని అయిన విలేకరులకు తెలియజేశారు. 26వ తేదీన అన్ని శాఖల వారీగా ప్రతి నియోజకవర్గ, మండల స్థాయిలో సిపిఐ జెండా పతావిష్కరణ చేసి ర్యాలీ, సభలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా ఈ నెల 31వ తేదీన అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని వామపక్ష పార్టీలు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. జనవరి 2 నుంచి 10వ తేదీ వరకు గత ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇవ్వలేకపోయారని గత ఎన్నికల్లో టిడిపి పార్టీ పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు, ఇంటి నిర్మాణానికి 4 లక్షలు మేనిఫెస్టోలో పేర్కొనడం జరిగిందన్నారు. ఇంటి నిర్మాణానికి గాను ఐదు లక్షల ఇవ్వాలని సిపిఐ డిమాండ్ చేస్తోందన్నారు. కరెంటు చార్జీలు 15 వేల 484 కోట్ల రూపాయలు ప్రజలపై భారం ఎన్డీఏ కూటిమి రాష్ట్ర ప్రభుత్వం వేస్తోందన్నారు. ట్రూ అప్ చార్జీల పేరుతో 6 వేల 72 కోట్లు, సర్ చార్జీల పేరుతో 9 వేల 412 కోట్లు ప్రజలపై పన్ను భారం మోపుతున్నారు అని అన్నారు. విద్యుత్ చార్జీల భారాన్ని ఉపసంహరించుకునేంత వరకు కమ్యూనిస్టు పార్టీ జనవరి మాసంలో ఉధృతం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి ప్రజలపై భారం పడకుండా జాగ్రత్త తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యుత్ చార్జీలు తగ్గించేంతవరకు నిరసన కార్యక్రమాలలో మేధావులు, కార్మిక, రైతులు, వ్యాపార వాణిజ్య వ్యాపారస్తులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పెరుగు సంగప్ప, మండల కార్యదర్శి నారాయణమ్మ, సిపిఐ సీనియర్ నాయకులు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియో జకవర్గం అధ్యక్షులు మల్ల రాయుడు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్తు చార్జీలు పెంచే నిర్ణయాన్ని విరమించు కోవాలి

**విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించాలని**
**డిసెంబర్ 27న వైకాపా ఆందోళన**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎలాంటి విద్యుత్ చార్జీల భారం ప్రజలపై మోపమని ఎన్నికల సమయంలో ప్రజలకు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచే దిశగా ప్రయత్నిస్తున్నారని, తమ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వైకాపా ఉరవకొండ, కూడేరు ఎంపీపీలు వెలిగొండ నరసింహులు, నారాయణరెడ్డి, వజ్రకరూరు, కూడేరు పార్టీ మండల కన్వీనర్లు సోమశేఖర్ రెడ్డి, బైరెడ్డి రామచంద్రారెడ్డి, వైకాపా నాయకులు వీరన్న, బసవరాజ్, మూలగిరిపల్లి ఓబన్న, ఎంపీటీసీ ఈడిగ ప్రసాద్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం వైకాపా నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు విలేకరులతో మాట్లాడారు. వైకాపా అధ్యక్షులు వైయస్ జగన్ ఆదేశాల మేరకు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీల భారాన్ని నిరసిస్తూ డిసెంబర్ 27న నియోజకవర్గస్థాయి ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. పట్టణంలోని జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల నుంచి ప్రభుత్వ విద్యుత్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ చేపడుతున్నట్లు చెప్పారు. అనంతరం విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. విద్యుత్ చార్జీల భారాన్ని తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా వైకాపా నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా శ్రేణులు నిమ్మల వెంకటరమణ, దాదా పీర్, ఆసిఫ్, కమ్మటి రామాంజనేయులు, విశ్రాంత ఉపాధ్యాయులు ఎర్రి స్వామి, మల్లికార్జున, సోషల్ మీడియా కన్వీనర్ మంజునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యస్సి వర్గీకరణ

# అమలుకై లెటర్స్ పంపండి

**-ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనంతపురం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కేబి మధు మాదిగ**



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లా నియోజకవర్గాల నూతన కమిటీల పునర్ నిర్మాణము త్వరగా పూర్తి చేయడానికి పర్యటన చేస్తు మంగళవారం కళ్యాణదుర్గంలో ఆర్అండ్బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశానికి తిమ్మరాజు సభధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ సామ్రాట్ కేబి మధుమాదిగ హాజరై కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని జాతీయ, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు సమావేశంలో పాల్గొని జాతిని జాగృతి చేస్తూ ఎస్సీ వర్గీకరణపై నియమించిన ఏకసభ్య కమీషన్ నివేదికను నెలలోపు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సమర్పించాలని డిమాండ్తో యం.ఆర్.పి.యస్ నాయకులు ముందుండి వివిధ కుల సంఘాలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాస్వామిక వాదులతో చర్చించి వారి సంఘాల ద్వారా ఏకసభ్య కమిషన్ కు ఫిర్యాదులు ద్వారా తెలుపాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రాజీవ్ రంజన్ ఏకసభ్య కమీషన్ ను ఏర్పాటు చేసినందుకు ఉమ్మడి అనంతపురం జిల్లా మాదిగల తరపున ధన్యవాదములు తెలియజేస్తున్నామని ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ సామ్రాట్ కేబి మధు మాదిగ పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ బలోపేతం కోసం అనంతపురం జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాలలో అన్ని మండలాల నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసుకొని డిసెంబర్ 30వ తేది లోపు అన్ని గ్రామాకమిటీలు మండల కమిటీలలో నూతన మాదిగ యువకులు, మహిళలు, విద్యార్థులతో కమిటీలు పూర్తి చేసిన మండలలో మండల సభలు నిర్వహించి నూతన నాయకత్వాన్ని భలోపేతం చేసే విదంగా పర్యటనలో భాగంగా అన్ని వివరాలు చర్చుకొని తీర్మానం చేశారని తెలిపారు. అనుబంధ సంఘాల నాయకులకు కార్యకర్తలు మండలాల వారీగా ఇంచార్జ్ లను ప్రకటించి త్వరలో పునర్ నిర్మాణ గ్రామ కమిటీలు పూర్తిచేసి మండల మహాసభలు నిర్వహిం చాలని తెలిపారు. మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామ కమిటీలు పూర్తి చేసుకొన్న ప్రతి గ్రామంలో దండోరా జెండా దిమ్మలు నిర్మించి జెండాలు ఎగురావేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనంతపురం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ సామ్రాట్ కే.బి. మధు మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు మాదిగ మరెన్న, కళ్యాణదుర్గం మండల ఇంచార్జ్ దురదుకుంట తిమ్మరాజు, భైరసముద్రం నాగరాజు, గూబనపల్లి దొనతిమ్మ, సీనియర్ నాయకులు గోవిందప్ప, చిన్నంపల్లి దుర్గమ్మ, జంబుగుంపల యస్.యన్. ఆంజనేయులు, ఆపిలేపల్లి ఒన్నోరుస్వామి, గోళ్ళ గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటే సులు, ఓబులేసు, బోరంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు ఎర్రిస్వామి, వివిధ గ్రామ కమిటీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను

# ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- ఉరవకొండ తహశీల్దార్ ఎస్ మహబూబ్ బాషా**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామస్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఉరవకొండ తహశీల్దార్ ఎస్. మహబూబ్ బాషా కోరారు. మంగళవారం మండల పరిధిలోని చిన్న ముష్టూరు రెవెన్యూ గ్రామంలో తహశీల్దార్ ఎస్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెదేపా సీనియర్ నాయకులు నెట్టెం రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ భూ సమస్యలు అర్జీల రూపంలో తమకు అందిస్తే వాటిని పరిశీలించి త్వరలో పరిష్కరిస్తామని చెప్పారు. నెట్టెం రాంబాబు మాట్లాడుతూ గత వైకాపా ఐదేళ్ల పాలనలో వైఎస్ జగన్ అనాలోచిత నిర్ణయాలతో పార్టీ నాయకులు భారీ ఎత్తున భూ దురాక్రమనకు తెర తీశారని విమర్శించారు. దీంతో గ్రామాల్లో పెద్ద ఎత్తున భూ సమస్యలు తలెత్తినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రత్నాకర్ బాబు, ఎండోమెంట్ ప్రత్యేక అధికారి కే విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రమణ కుమార్, సచివాలయ కార్యదర్శి యుగంధర్, వీఆర్వోలు అరుణ, రాధమ్మ, సంధ్య, షేక్ లాల్ బాషా, గ్రామ సర్వేయర్లు జయరాం, సురేంద్ర, అనిల్ కుమార్, సచివాలయ సిబ్బంది భీమేష్, షమీ, ఓం ప్రకాష్, తెదేపా నాయకులు శివరామకృష్ణ, బోయ నాగరాజు, బాణాల రాజశేఖర్, సురేంద్ర గ్రామస్తులు పాల్గొన్నారు.

# సాగుదారులకు అసైండ్ హక్కులు కల్పించాలి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని పంచాయతీ రెవెన్యూ సదస్సులు తహసీల్దార్ వారికి కెవిపిఎస్ ఆధ్వర్యంలో వ్యక్తిగత అర్జీలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశులు మాట్లాడుతూ సర్వే నంబర్ 28నందు దళితులు, వెనుకబడ్డ తరగతుల భూమి లేని పేదలు దాదాపు 35 సంవత్సరాలనుండి సాగు చేస్తున్నారు. ఇప్పటికీ భూమి రెవెన్యూ రికార్డుల మేరకు ప్రభుత్వ భూమిగా నమోదయి ఉంది. అయితే కొంతమంది రాజకీయ, భూస్వాములు పెత్తందారుల అండదండలతో అన్యాక్రాంతం చేసుకుని పేదలకు హక్కులు రాకుండా అడ్డుపడుతున్నారు. ప్రతి సంవత్సరం పేద కుటుంబాలు సాగు చేస్తూ భూమినే నమ్ముకొని ఉన్నారు. వీరికి భూములు తప్ప వేరే ఆధారం లేదు. ఇప్పటికే అనేకసార్లు వ్యక్తిగతంగా మరియు ఉమ్మడిగా అర్జీలు ఇచ్చిన అధికారులు పరిష్కారం చేయలేదు. రెవెన్యూ సదస్సుల ద్వారా అధికారుల దృష్టికి తీసుకొస్తున్నాం. సాగు సరిహద్దులు నిర్ణయించి హక్కులు కల్పించాలని రాతపూర్వకంగా తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ వారం పది రోజుల తర్వాత సర్వేయర్ల టీం ఏర్పాటు చేసి సాగు సరిహద్దులు నిర్ణయించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు, సాగుదారులు అంజనమ్మ, సరస్వతి, బాబు, అశ్వత్ రెడ్డి, ఓబుల్ రెడ్డి ఓబులమ్మ, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ గ్రీవెన్స్ సెల్ విభాగ జిల్లా అధ్యక్షుడికి సన్మానం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలంలోని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు సత్య సాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గం సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ నిర్ణయం మేరకు శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి గ్రీవెన్స్ సెల్ విభాగ అధ్యక్షులుగా ఎస్. రమాకాంత్ రెడ్డిని నియమించినందుకు మండల వైసీపీ నాయకులు ఇమామ్ వలి, కొనతట్టు పల్లి సూర్య ప్రతాప్ రెడ్డి, తుంగోడు అభిషేక్ రెడ్డి, ఈడిగ శివప్రసాద్ తదితరులు వారి స్వగృహంకు చేరుకొని రమాకాంత్రెడ్డికి శాలువా కప్పి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఒక గ్యాస్ కనెక్షన్కు మాత్రమే సబ్సిడీ వర్తిస్తుంది

**- తహశీల్దారు రమాదేవి**

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఒక రేషన్ కార్డులో రెండు కనెక్షన్లు లేదా మూడు కనెక్షన్లు ఉన్న ఒక కనెక్షన్ కు మాత్రమే సబ్సిడీ వర్తిస్తుందని తహశీల్దారు రమాదేవి ఒక ప్రకనలతో తెలిపారు. ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నా, పెన్షన్ వస్తున్నా సబ్సిడీ రాదని, ఆదాయపు పన్ను(ఇన్కమ్ ట్యాక్స్) గవర్నమెంట్కి కడుతున్న మీకు సబ్సిడీ రాదన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారందరికి ఉచిత గ్యాస్ కనెక్షన్ వర్తిస్తుంది. రేషన్ కార్డు లేనివారికి ఉచిత గ్యాస్ వర్తియ్యదన్నారు. అలాగే బ్యాంక్ అకౌంట్ యాక్టివ్ లో ఉండాలని, బ్యాంక్ అకౌంట్ %జు ఫ్జ% అయ్యి ఉండాలని, రేషన్ కార్డ్ యాక్టివ్ లో ఉండాలని ఉమ్మడి అకౌంట్ (%యిశీఱఐ ఖఎఎశీబఐ%) ఉన్నా సబ్సిడీ రాదన్నారు. ఒకే ఆధార్ మీద రెండు కనెక్షన్లు ఉంటే ఒక కనెక్షన్ సరెండర్ చేస్తేనే రెండవ కనెక్షన్ ఆక్టివ్ అవుతుందని, బ్యాంక్ అకౌంట్ లో మినిమమ్ బ్యాలెన్స్ ఉండాలని, లేకపోతె పడిన సబ్సిడీ అకౌంట్ లో డెబిట్ చేసుకుంటారన్నారు.

# సిపిఐ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ - కమ్యూనిజం వందేళ్ళ పోరాటాల త్యాగాలు ప్రత్యేక సంచిక విడుదల




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** సిపిఐ శత వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని, శత వార్షికోత్సవాల సందర్భంగా కమ్యూనిజం వందేళ్ళ పోరాటాల త్యాగాలు ప్రత్యేక సంచికను సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ విడుదల చేశారు. సిపిఐ పార్టీ కార్యాలయంలో శింగనమల నియోజకవర్గం,బుక్కరాయసముద్రం మండల కార్యవర్గ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి చిన్న తిరుపతయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. నారాయణ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి జాఫర్ మాట్లాడుతూ... డిసెంబర్ 26వ తేదీన దేశవ్యాప్తంగా సిపిఐ శతవార్షి కోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని అందులో భాగంగా కార్యవరణ సమావేశాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26, 1925 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్లో ప్రారంభించడం జరిగిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిర్బంధంలో పుట్టి పెరిగిన పార్టీ అన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్రం రావాలని పిలుపునిచ్చినటువంటి ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. దేశవ్యాప్తంగా కష్టజీవులు, శ్రమజీవులు తరఫున నిలబడినటువంటి పార్టీ అని తెలిపారు. 26వ తేదీన అన్ని శాఖల వారీగా ప్రతి నియోజకవర్గ, మండల స్థాయిలో సిపిఐ జెండా పతావిష్కరణ చేసి ర్యాలీ, సభలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా ఈ నెల 31వ తేదీన అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని వామపక్ష పార్టీలు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. జనవరి 2 నుంచి 10వ తేదీ వరకు గత ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇవ్వలేకపోయారని గత ఎన్నికల్లో టిడిపి పార్టీ పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు, ఇంటి నిర్మాణానికి 4 లక్షలు మేనిఫెస్టోలో పేర్కొనడం జరిగిందని, ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.విద్యుత్ చార్జీల భారాన్ని ఉపసంహరించుకునేంతవరకు కమ్యూనిస్టు పార్టీ జనవరి మాసంలో ఉధృతం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి ప్రజలపై భారం పడకుండా జాగ్రత్త తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ చార్జీలు తగ్గించేంతవరకు నిరసన కార్యక్రమాలలో మేధావులు, కార్మిక, రైతులు, వ్యాపార వాణిజ్య వ్యాపారస్తులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సింగనమల్ల మండల నియోజకవర్గం కార్యదర్శి టి. నారాయణ స్వామి, బుక్కరాయసముద్రం, మండల సిపిఐ కార్యదర్శి, ఎర్రి స్వామి, శాఖా కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీలకు ద్రోహం చేసింది వైసీపీ ప్రభుత్వమే

## - దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ ,ఎస్టీ కార్పొరేషన్లకు నిధులు ఇవ్వకుండా, పేరుకు మాత్రమే కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లను నియమించి... ఉత్సవ విగ్రహంలా మిగిల్చి.. చివరకు అనేక ఏళ్లుగా ఎస్సీ, ఎస్టీలకు అందుతున్న 28 రకాల సంక్షేమ పథకాలను రద్దు చేసి, ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు గత ఐదేళ్లలో తీరని ద్రోహం చేసింది వైసిపి ప్రభుత్వమేనని దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలను ఆర్థిక, సామాజిక, రాజకీయంగా బలోపేతం చేసింది టిడిపి ప్రభుత్వమేనని తెలిపారు. గత ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీల యువతకు స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయలేదని, దళిత వాడలలో సిసి రోడ్లు గాని, కనీస సదుపాయాలు కల్పించకుండా.. వారి సంక్షేమాన్ని విస్మరించిందని ముత్యాలు విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో ఓ వైపు ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి, సంక్షేమం కోసం పెద్దపీట వేస్తుందని, ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ, బిసి కార్పొరేషన్లకు రుణాల మంజూరుకు ప్రతిపాదనలు జరిగాయని, మరికొన్ని రోజుల్లోనే ఎస్సీ, ఎస్టీ యువతకు విరివిగా సబ్సిడీ రుణాలు మంజూరు చేయడం ఖాయమని తెలిపారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత... అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరించిన వైసిపి కి లేదని ముత్యాలు విమర్శించారు.

# శింగనమలలో కరెంటు చార్జీలపై పోరుబాట పోస్టర్లు విడుదల

## - 27న పోరుబాటకు తరలిరావాలని పిలుపు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని శ్రీ ఆత్మా రామాలయం గుడి ప్రాంగణంలో కరెంటు చార్జీలపై పోరుబాట పోస్టర్లను నియోజకవర్గ సమన్వయకర్త ఎం.వీరాంజనేయులు,వైసీపీ సీనియర్ నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 27న చేపట్టబోతున్న కరెంటు చార్జీలపై పోరుబాట కార్యక్రమానికి నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు భారీగా తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి పార్టీ అధికారం కోసం కూటమి ప్రభుత్వం కరెంటు చార్జీలు తగ్గిస్తామని మాట ఇచ్చి అధికారం చేపట్టినప్పటి నుంచి చెప్పిన హామీలు నెరవేర్చకపోవడమే కాకుండా ప్రజలపై కరెంటు చార్జీల భారం మోపిందన్నారు.చంద్రబాబు నాయుడు కరెంటు చార్జీలు తగ్గిస్తామని చెప్పడంతో నమ్మి ఓటు వేస్తే అధికారంలోకి వచ్చాక ప్రజలపై భారం మోపి ప్రజలని ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కరెంటు చార్జీలు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేశారన్నారు. ప్రస్తుతం కూటమి పాలనలో అన్ని విధాలుగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు కరెంటు చార్జీలపై మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ ఆవరణంలో ప్రజల పక్షాన గళం విప్పబోతున్న పోరుబాట కార్యక్రమానికి నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,రైతులు,ప్రజలు, అనుబంధ సంఘాల నేతలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు వెంకట్రాముడు,మురళి, నాగన్న,శంకర్ రెడ్డి,నాగ మునెమ్మ, గోపాల్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చాగంటి గురుమూర్తి రెడ్డి, ఎంపీటీసీలు మురార్జీ దేశాయ్ ,రమేష్ ,మల్లికార్జున్ రెడ్డి,జగన్ రెడ్డి, మదిరేపల్లి రవీంద్రా రెడ్డి, ఆంజనేయులు, ఎస్సీ సెల్ నాయకులు ఓబుల్ పతి, వీరాంజనేయులు, కప్పల నారాయణస్వామి, ఆదిశేషు, భాస్కర్ యాదవ్ , బాదే ఆదినారాయణ, శీనా నాయక్, శివపురం రమణారెడ్డి, తిరుపతయ్య, వెంకట రమణ, శరత్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, త్రిలోక్ నాథ్ రెడ్డి, సాకే లోకనాథ్ , భాష, వెంకటనారాయణ, వెంకటప్ప, దుద్దకుంట భాస్కర్ రెడ్డి, జిల్లి చంద్రశేఖర్ యాదవ్,గురుగుంట్ల దైవయత్నం, ఈడిగ పుల్లప్పబోయ వెంకటప్ప,గొల్ల రాము, భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.




# క్రీస్తు బోధనలు అనుసరణీయం : పీవీ నాయుడు

## - ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ప్రపంచ మానవాళి శాంతి సామ రస్యాలతో జీవించడానికి వైశ్యామ్యాలు వీడి మానవాళి సన్మార్గంలో నడవడానికి సోదర భావం పెంపొందించడానికి జనించిన దేవదూత ఏసుక్రీస్తు అని, క్రీస్తు బోధనలు, జీవితము, త్యాగము సమస్త మానవాళికి స్ఫూర్తిదాయకమని మంగళవారం స్థానిక పీవీఎస్ పాఠశాలలో నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకలలో పాఠశాల చైర్మన్ పి వి నాయుడు పేర్కొన్నారు. ప్రపంచ కాల మానిని క్రీస్తుపూర్వం, క్రీస్తు శకముగా లెక్కించడం ఏసుప్రభు ఘనతకు తార్కాణమన్నారు. క్రీస్తు పూర్వం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న వర్గ వైశ్యామ్యాలను, నిరంకుశ పాలనను తొలగించడానికి మానవాళికి శాంతి, దైవచింతన అలవరచుడానికి ఏసుక్రీస్తు ఎంతో కృషి చేశారని ఆయన అన్నారు. మానవాళి కోసం ఆయన చూపిన త్యాగం, సహనం, కరుణ, వంటి లక్షణా లను ఎల్లవేళలా అనుసరణీయమన్నారు. యేసు బోధనలు అనుసరించే ప్రజలు ప్రపంచవ్యాప్తంగా ఉన్నారన్నారు. క్రిస్మస్ ముందస్తు వేడుకలలో భాగంగా పాఠశాల ఆవరణలో ప్రత్యేక అలంకరణలు, చిన్నారులకు విచిత్ర వేషాలు తో ప్రదర్శించారు . ఈ సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ జ్ఞాన సాయి విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు పాఠశాలలో మంగళవారం కుల, మతాలకు అతీతంగా క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. జ్ఞాన సాయి స్కూల్ విద్యార్థులు శాంటా క్లాజ్, ఏంజిల్ వేషధరణతో విచ్చేసి పాఠశాల ఆవరణం అంతా క్రిస్మస్ పండుగ వాతావరణం నెలకొల పింది. ఈ కార్యక్రమంలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థులు ఆట పాటలతో కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ కనేకంటి క్రిష్ణ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతులకు పంట పెట్టుబడి సాయం రూ. 20 వేలు జమ చేయాలి

## - ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం రైతులకు పంట పెట్టుబడి సహాయం రూ.20వేలు వెంటనే జమ చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీ .మల్లికార్జున డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో ఏపీ రైతు సంఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు డి చెన్నప్ప యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో మల్లికార్జున మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కావస్తున్న , ఖరీఫ్ సీజన్ ముగిసి, రవి సీజన్ మొదలైన ఇంతవరకు రైతులకు ఇలాంటి సాయం చేయకుండా కాలయాపన చేయడం సరైంది కాదన్నారు. అకాల వర్షాలతో అనేక రూపాలలో జిల్లాలో అన్ని రకాల పంటలు నష్టపోతే, ఇంతవరకు పంట నష్టపరిహారం రైతులకు ఇవ్వలేదన్నారు. జిల్లా రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్పులు, స్ప్రింకరులు, సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం ,ఆర్గనైజింగ్ సెక్రటరీ వన్నా రెడ్డి, నాయకులు నరసింహులు,వెంకటరాముడుయాదవ్, రామాంజనేయులు, నీళ్లపాళ్ల రామకృష్ణ, వెంకట్రాముడు, లలితమ్మ , రామాంజనేయులు, చలపతి, నాగేష్ , ఓబిరెడ్డి,ఆదినారాయణ,ముత్యాలురెడ్డి,ఆదిరంగారెడ్డి, రైతులు పాల్గొన్నారు.



# ఐక్యమత్యంతో ఎస్టీ సాధన సాధ్యం

## – రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బంగారు క్రిష్ణమూర్తి



కదిరి, మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాల్మీకి, బోయ సోదరులు ఐకమత్యం తోనే ఎస్టీ జాబితాలోకి సాధన సాధ్యమని రాష్ట్ర వాల్మీకి సేవ సంఘం అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి పేర్కొన్నారు. మంగళ వారం పట్టణంలోని ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బంగారు క్రిష్ణమూర్తి వాల్మీకి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాయలసీమ 8 జిల్లాల నలుమూలల నుంచి ఆర్ వి ఎస్ ఎస్ సంఘం నాయకులు, వాల్మీకి కుల బంధువులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మొదట కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ కు ప్రాంతీయ వ్యత్యాసాలు తొలగించి వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో పునరుద్ధరణ చేయాలని, అసెంబ్లీలో మా సమస్యను వినిపించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి వాల్మీకి మాట్లాడుతూ రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం స్థాపించడానికి ప్రధాన కారణం ఎస్టీ పునరుద్ధరణకు కృషి చేయడం అలాగే మన సంఘం ద్వారా పేద వాల్మీకి కుటుంబాలకు పరిస్థితులకు అనుగుణంగా విద్య వైద్యం వంటి సేవా కార్యక్రమాలు చేయాలని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్లపల్లి మోహన్ మాట్లాడుతూ ఎస్టీ సాధన పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు. రాష్ట్ర జాయింట్ సెక్రటరీ దొనకొండ ఆనంద్ మాట్లాడుతూ రామాయణాన్ని వాల్మీకి కుల బంధువులు అందరూ చదివి ఆచరణలో పెట్టుకోవాలని కోరారు. రాష్ట్ర అధికార ప్రతినిధి వాల్మీకి మేకల శివ ప్రసాద్ ప్రసాద్ మాట్లాడుతూ సమానత్వ హక్కు అమలు కావడంలో ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయలకు రాజ్యాంగ ఉల్లంఘన జరిగింద ని ఆర్టికల్ 14,15,16, 341,342 లు అమలు విషయం లొ వాల్మీకి బోయలకు అన్యాయం జరిగిందని తెలిపారు. యూత్ వింగ్ రాష్ట్ర అధ్యక్షులు పరశురాం మాట్లాడుతూ యువత ముఖ్యంగా పిఎం, సిఎం లను ట్యాగ్ చెస్తూ సోషల్ మీడియా మద్య మంగా ఉద్యమాన్ని ముందు తీసుకెళ్లా లని కోరారు. రాయలసీమ జిల్లాల అధ్యక్షులు ముద్దుల చిన్న నరసింహులు మాట్లా డుతూ ఆర్ వి ఎస్ ఎస్ 8 జిల్లాలలోను విస్తరణ జరిగిందని రాష్ట్రమంతా విస్తరణ చేసి ఢిల్లీ జంతర్మం తర్లో ఎస్టీ హెూదాపై పోరాడుతామని తెలిపారు. రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు సుంకు రత్నమ్మ మాట్లాడుతూ మహి ళలు పెద్ద ఎత్తున ఉద్యమం లోకి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు అంజలి దేవి మాట్లాడుతూ మన సంఘం ద్వారా ఎస్టీ సాధన తో పాటు సేవా కార్యక్రమాలు కూడా చేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. రాయల సీమ జిల్లాల ప్రధాన కార్యదర్శి ప్రమీల మాట్లాడుతూ వాల్మీకి బోయల అందరూ ఐకమత్యం తో ఎస్టీ సాధన సాధ్యమని అందరూ కలిసి రావాలని కోరారు. శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ వాల్మీకి బోయల చరిత్ర చాలా గొప్పది అని శబరి వాల్మీకి భక్తకన్నప్ప వంటి వారు వాల్మీకి సంతతికి చెందిన వారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు మండల నాయకులు, వాల్మీకి కుల బంధువులు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

## వేమన పద్యపోటీల గోడపత్రికల ఆవిష్కరణ

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : వంద విద్యాసంస్థలలో వేమన పద్యపోటీల గోడపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం యస్.యస్.బి.యన్ కళాశాలలోని వేమన పౌండేషన్ కార్యాలయంలో జరిగింది. మాజీ ఉపకులపతి ఫౌండేషన్ అధ్యక్షుడు కాడా రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతి సంవత్సరం జనవరి నెలన నిర్వహించే వంద పాఠశాలలో వేమన పద్యపోటీలలో భాగంగా ఈ కార్యక్రమం కొనసాగిస్తున్నామని విద్యాసంస్థలు విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా పౌండేషన్ కార్యదర్శి అప్పిరెడ్డి హరినాథరెడ్డి మాట్లాడుతూ.. ఆసక్తి ఉన్న విద్యా సంస్థల వారు తమ పేర్లను ఈ నెలఖారులోగా నమోదు చేసుకోవాలని, జనవరి 9 లోపు పాఠశాల స్థాయిలో కార్యక్రమం నిర్వహించాలని కోరారు. పాఠశాల స్థాయిలో ప్రశాంసపత్రాలు, మెడల్, వేమన పుస్తకాలను బహుమతులుగా అందచేస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు 9963917187 నెంబరు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేమన పౌండేషన్ సభ్యులు మనోహర్ రెడ్డి, లోకన్న, జలీల్ అహమ్మద్, వన్నూరుసాబ్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఎఫ్ నియోజకవర్గం పధాన కార్యదర్శిగా సుందర్ రాజు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలోని నియోజక వర్గ అధ్యక్షులు మూర్తి అధ్యక్షతన ఇటీవల జరిగిన మాదిగ ఉద్యోగులు సమావేశం కార్యక్రమంలో ముఖ్య నాయకులు ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగేంద్రనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాము మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మాదిగల అభివృద్ధి కోసం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా మాదిగల చిరకాల కోరిక ఎస్సి వర్గీకరణ కొరకు ఏక సభ్య కమిషన్ వేయడం అభినందనీయం అని దీనికి రాష్ట్రంలో మాదిగలు పెద్ద ఎత్తున స్వాగతిస్తున్నారని తెలిపారు. ఐతే నిరుద్యోగులు కష్టం, ఎదురుచూపు దృష్టిలో ఉంచుకొని వర్గీకరణ త్వరగా అమలుపరిచి వెంటనే డిఎస్సి నోటిఫికేషన్ వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ సీనియర్ రాష్ట్ర నాయకులు మధుసూదన్ సాకేతు ఆధ్వర్యంలో హిందూపురం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గా లేపాక్షి సుందర్ రాజును ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో తాలూకా మూర్తి రాష్ట్ర నాయకులు శివకుమార్, ఎంఈఎఫ్ గౌరవ అధ్యకలు రామకృష్ణ, కిరణ్ కుమార్, శివశంకర్, ఆదినారాయణ, హనుమంతప్ప, తదితరులు పాల్గొన్నారు.

## అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణం అరెస్టు చేయాలి

### – జివిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ శంకర్ నాయక్




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: సత్య సాయి జిల్లా ప్రశాంతి నిలయం ఆసుపత్రి కూడలిలో నివాసముంటున్న మమ్మనేని వెంకటరాముడు అమాయక గిరిజనులను, దారిలో వెళ్లే మహిళలను కులం పేరుతో దూషించి, హేళనగా మాట్లాడటం అన్యాయ మని, తక్షణమే అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని జీవీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ శకర్ నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాలం మారిన నేటికి కూడా గిరిజనుల పట్ల కులం పేరుతో దూషించి వారిపై దాడులకు పాల్పడడం చాలా హేయమైన చర్యని అన్నారు. ప్రభుత్వం తక్షణ స్పందించి అతనిపై వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణం అరెస్టు చేసి రిమాండ్ తరలించాలని , బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని లేనిపక్షంలో రాష్ట్రంలోని గిరిజనులంతా ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దశరథ నాయక్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

### – జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ రెడ్డివారి నేహెమ్య నాగరాజు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు, క్రైస్తవ సోదరులకు, రాజకీయ నాయకులకు, అధికారులకు అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ రెడ్డి వారి నెహెమ్య నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు చేసిన పాపాల నుండి రక్షించడానికి ఈ లోకంలో యేసయ్య మానవునిగా జన్మించారని, ఆ రోజునే క్రిస్మస్ అంటారని, ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 25న క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు. యేసయ్య చూపిన ప్రేమ, శాంతి జీవన విధానం ప్రపంచ మానవాళికి ఆదర్శం, అనుసరణీయమని తెలిపారు. నూతన సంవత్సరంలో ఏసుప్రభు ఆశీస్సులు, కరుణ జిల్లా ప్రజలపై ఉండాలని... ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలు,, ఆనందంగా ఉండాలని ఏసుప్రభును ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలి : మాదిగ ఉద్యోగుల సమాఖ్య



హిందూపురం మేజర్ న్యూస్: పట్టణం లోని మాదిగ ఉద్యోగుల సమాఖ్య నియోజక వర్గ అధ్యక్షులు మూర్తి అధ్యక్షతన మాదిగ ఉద్యోగులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు ఎం ఈ ఎఫ్ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు నాగేంద్రనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాము మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మాదిగల అభివృద్ధి కోసం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా మాదిగల చిరకాల కోరిక ఎస్సి వర్గీకరణ కొరకు ఏక సభ్య కమిషన్ వేయడం అభినందనీయమని దీనికి రాష్ట్రంలో మాదిగలు పెద్ద ఎత్తున స్వాగతిస్తున్నారని తెలిపారు. ఐతే నిరుద్యోగులు కష్టం, ఎదురుచూపు దృష్టిలో ఉంచుకొని వర్గీకరణ త్వరగా అమలుపరిచి వెంటనే డిఎస్సి నోటిఫికేషన్ విడుదల కోరారు. ఈ కార్యక్రమం లో హిందూపురం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గా లేపాక్షి సుందర్ రాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో తాలూకా మూర్తి , రాష్ట్ర నాయకులు శివకుమార్,ఎం ఈ ఎఫ్ గౌరవ అధ్యక్షులు రామకృష్ణ, కిరణ్ కుమార్, శివశంకర్, ఆదినారాయణ, హనుమంతప్ప, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల విస్తృత తనిఖీలు

### – జిల్లా ఎస్పీ పి.జగదీష్




అనంతపురం మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది నిన్నటి నుండీ వరకు రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ఎం.వి. కేసులు నమోదు చేయడంతో పాటు మట్కా, తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించారు.

హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 644 కేసులు నమోదు చేశారు. రూ. 1,67,230/- లు ఫైన్స్ వేశారు. బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 58 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 15 కేసులు నమోదు చేశారు. అనంతపురం ఒన్ టౌన్ పోలీసులు మట్కాకు సంబంధించి ముగ్గుర్ని అరెస్టు చేసి రూ. 14,200/- నగదు స్వాధీనం చేసుకున్నారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు అర్ధరాత్రి వేళల్లో అనుమానాస్పందంగా సంచరిస్తున్న అపరిచితులు 109 మందిని తనిఖీలు చేశారు.

## జిల్లాలో గంజాయి కోసం పోలీసుల సోదాలు..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : గంజాయి కేసులలో ఉన్న పాత నేరస్తుల ఇళ్లు, పరిసరాలు... దుకాణాలలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. గంజాయి జోలి కెళితే చట్టపరంగా కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరికలు చేసిన ఆయా పోలీసులు వారికి హెచ్చరికలు జారీ చేశారు.



# మహాసభలను జయప్రదం చేయండి

## కరపత్రాలు, గోడపత్రికలలో విడుదలలో ఏఐవైఎఫ్ పిలుపు

రాయదుర్గం, మేజర్ న్యూస్: జనవరి 7వ తేదీన రాయదుర్గం పట్టణంలో నిర్వహించే అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్ ) 20వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. అందుకు సంబంధించిన కరపత్రాలు , గోడపత్రికలను వారు స్థానిక ఏపీ ఎన్జీవో కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న తప్పుడు వాగ్దానాలతో బీజేపీ ప్రభుత్వం యువతను మోసం చేసిందన్నారు. కులం, మతం పేరుతో విద్యార్థులు, ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. "దేశంలో ఇరవై ఎనిమిది లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయినీ పెట్టుబడిదారీ వ్యవస్థ వల్లనే నిరుద్యోగం పెరిగి పోయిందన్నారు. మంచి రోజులు ఎవరి కోసం వచ్చిందని రూ.5 వేల కోట్లకు పైగా ఆస్తులు, వనరులను కూడబెట్టిన 'అచ్చే దిన్' బీజేపీకి వచ్చిందన్నారు. కోట్లు సంపాదించడం ప్రారంభించిన పెట్టుబడిదారులకు మంచి రోజులు వచ్చాయన్నారు. ప్రతి రోజు 1000 కోట్లు కరోనా విపత్తు మధ్య ఒక సంవత్సరంలో 30 లక్షల కోట్ల రూపాయలు సంపాదించిన 142 మంది పెద్ద ధనవంతుల కోసం అని పేర్కొన్నారు. కోట్ల విలువైన బ్యాంకు మోసాలకు



పాల్పడిన వారికి ఈ ప్రభుత్వాలు కొమ్ము కాస్తున్నాయని దుయ్యబట్టారు. అంతే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఈ మహాసభల్లో ఎండగడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ కృష్ణ ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు దేవేంద్ర ఏఐవైఎఫ్ నియోజవర్గ అధ్యక్ష కార్యదర్శులు కుమార్ నాయక్ ,కొట్రేశ ,ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, ఏఐవైఎఫ్ నాయకులు తేజ ,మనోజ్ , అభిషేక్ ,తరుణ్, రాజేష్ , యోగేంద్ర, మున్నా ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ డబ్ల్యూయూజె కమిటీ నియోజకవర్గ ఎన్నికలు ఏకగ్రీవం

## - కమిటీ ఎన్నికలకు హాజరైన జిల్లా ఏపీడబ్ల్యూయూ జె కమిటీ అధ్యక్షులు పుల్లయ్య

## - అధ్యక్షులుగా కాపు రామాంజినేయులు

మడకశిర, మేజర్ న్యూస్ :స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి వసతి గృహం వద్ద మంగళవారం జిల్లా ఏపీడబ్ల్యూ యూ జె కమిటీ అధ్యక్షులు పుల్లయ్య, జనరల్ సెక్రటరీ బాబు,యూనియన్ సలహా దారులు శంకరరెడ్డి, త్రిలోక్,విశ్వనాథ్ రెడ్డి మరియు డా. ఆంజ నేయులు ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి కార్యవర్గం సమావేశ కార్యక్రమాన్ని యూనియన్ సభ్యులు మంగళ వారం నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమం లో భాగంగా జిల్లా ఏపీడబ్ల్యూ యూ జె కమిటీ అధ్యక్షులు పుల్లయ్య మాట్లాడుతూ, నియోజక వర్గ జర్నలిస్టుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామన్నారు. ప్రభుత్వం జర్నలిస్టులకు కల్పించే సౌకర్యాలను కల్పించడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు . అదేవిధంగా అర్హత ఉన్న జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు మంజూరు చేయిస్తామన్నారు . విద్య ,వైద్య,ల పరంగా ప్రత్యేక చర్యలు తీసుకొని మెగా హెల్త్ క్యాంపు తో పాటు అక్రిడేషన్లు కలిగిన వారికి పక్క గృహాలు సౌకర్యాలను కల్పించడానికి కృషి చేస్తున్నామని వారు గుర్తు చేశారు . మడకశిర డివిజన్ ఏపీడబ్ల్యూజేయు నూతన కార్యవర్గాన్ని సమిష్టిగా ముందుకు తీసుకువెళ్లి అభివృద్ధి చేసుకోవాలన్నారు . అదేవిధంగా జర్నలిస్టులకు ఎదురయ్యే ప్రధాన సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా ముందుంటామన్నారు . జర్నలిస్టుల కష్టసుఖాల్లో కూడా తమ వంతు సహకారం ఉంటుందని జిల్లా ఏపీడబ్ల్యూ యు జె కమిటీ



అధ్యక్షులు పుల్లయ్య తెలిపారు. . అనంతరం నూతనంగా ఎన్నికైన ఏపీడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులతోపాటు కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కమిటీ సభ్యులను సన్మానించారు . అదేవిధంగా నూతన కమిటీ సభ్యులను వారు అభినందిస్తూ సన్మానించారు . విలేకరుల సంక్షేమానికి కార్యవర్గ సభ్యులు తమ వంతు కృషి చేస్తూ అండగా ఉండాలన్నారు. అనంతరం నియోజక వర్గ ఏపీడబ్ల్యూ యూ జె కమిటీ అధ్యక్షులు గా రామాంజినేయులు, గౌరవ అధ్యక్షులుగా శ్రీనివాసులు,ఉపాధ్యక్షులుగా ఇర్ఫాన్,నాగరాజు, కృష్ణారెడ్డి,షబ్బీర్,పవన్ కుమార్ ,ప్రధాన కార్యదర్శులుగా హనుమంతరాయప్ప, కార్యదర్శి శివన్న, సంయుక్త కార్యదర్శులు గా శివచారి, నాగరాజు, నగేష్,ట్రెజరి గా లోకేష్, కార్యవర్గ సభ్యులు గా చంద్రశేఖర్ రెడ్డి, నాసిర్ ఖాన్,రాజగోపాల్, నరసింహామూర్తి, రామాంజినేయులు, తిమ్మప్ప,నవీన్, వేణుగోపాల్,శివన్న, భోజరాజు, ప్రభాకర్ రెడ్డి, శివరాజ్,రాజకుమార్,బీంరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికైన వారందరికి జిల్లా ఏపీడబ్ల్యూ యూ జె కమిటీ అధ్యక్షులు పుల్లయ్య, జనరల్ సెక్రటరీ బాబు శుభాకాంక్షలు తెలిపారు.

# వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని చైతన్య కాలనీలో నివాసం ఉంటున్న పల్లపు అశోక్ కుమార్ (37) మంగళవారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీ సులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు... చైతన్య కాలనీలో నివాసం ఉంటున్న అశోక్ కుమార్ లారీ డ్రైవర్గా పనిచేస్తూ జీవనం కొనసాగించేవాడు. ఇటీవల ఆస్మకు గురయ్యాడు. కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నా డన్నారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి తమ్ముడు ఆనంద్ కుమార్ ఉన్నారు. మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

# సీపీఎం జిల్లా కమిటీ సభ్యులుగా బి.మల్లికార్జున ఎన్నిక



రాయదుర్గం, మేజర్ న్యూస్: జిల్లా కేంద్రంలో ని 23, 24 వ తేదీలలో జరిగిన సీపీఎం పార్టీ జిల్లా 14వ మహాసభల్లో సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్నుకోబడిన నూతన జిల్లా కమిటీ లో రాయదుర్గం పట్టణానికి చెందిన తనను రెండవసారి సీపీఎం జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు బీ. మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాపై నమ్మకం ఉంచి మరోసారి సీపీఎం పార్టీ జిల్లా కమిటీలో చోటు కల్పించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా పార్టీ తనకు అప్పచెప్పిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ, రాయదుర్గం ప్రాంతంలో సీపీఎం పార్టీ నిర్మాణానికి కృషి చేస్తానని అదేవిధంగా రాయదుర్గం ప్రాంతంలో రైతు, కార్మిక, వ్యవసాయ కూలీలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కర్షకులు, అసంఘటితరంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరింత చురుగ్గా పోరాటాలను కొనసాగిస్తానని తెలియజేశారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలను నిర్వహిస్తానని ఆయన తెలియజేశారు.

# రాష్ట్ర వాల్మీకి , బోయ కార్పొరేషన్ డైరెక్టర్ ఈశ్వరయ్యకు ఘన సన్మానం



మడకశిర, మేజర్ న్యూస్ : రాష్ట్ర వాల్మీకి మరియు బోయ కార్పొరేషన్ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన ఈశ్వరయ్య మడకశిర పట్టణానికి విచ్చేసిన సందర్భంగా ఆయనకు పట్టణ జనసేన పార్టీ కమిటీ సభ్యులు,పట్టణ అధ్యక్షులు యశ్వంత్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయనకు వారు పూల మాల వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాపా ధనుంజయ, శ్రీకాంత్, పట్టణ కమిటీ సభ్యులు, పట్టణ అధ్యక్షుడు యశ్వంత్, ఉ పాధ్యక్షులు పవన్ కళ్యాణ్, రాధకృష్ణ, హర్షద్, సురేంద్ర మహేష్, నరేష్, వెంకటేష్ గుప్తా పాల్గొన్నారు.